హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి

నవ తెలంగాణ కొమురవెల్లి

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి డిమాండ్ చేశారు. బుధవారం హమాలీ కార్మికుల జీపుజాత మండల కేంద్రంతో పాటు, ఐనాపూర్, గ్రామాలలో కొనసాగింది. అనంతరం మండల కేంద్రంలో ముగింపు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ ఈ నెల 29న కమిషనర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు, కార్మికులు దినదిన గండంగా జీవిస్తున్నారని వారికి ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం హమాలి కార్మికులకు ప్రమాద బీమా ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ గోదాములలో పనిచేస్తున్న హమాలీ కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులు గా గుర్తించాలని హమాలీ కార్మికులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని 55 సంవత్సరాలు పైబడ్డ హమాలి కార్మికులకు 6 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఐకెపి హమాలీలకు ప్రభుత్వమే బిల్లులు చెల్లించాలని తాడు మామూలు ఇవ్వాలని అన్నారు ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 29న జరిగే చలో లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా కు హమాలీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో



సంఘం జిల్లా కార్యదర్శి మామిడాల కనకయ్య, హమాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అత్యం కిషన్, మెతుకు కృష్ణ ,వుల్లంపల్లి సాయిలు సున్నం నరసయ్య, శ్రీను, అత్కూరి అంజయ్య ,దండు ఎల్లం, దాసరి మహేష్, ఆరుట్ల రవీందర్, కుమార్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

1

నవతెలంగాణ

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం 27 ఏప్రిల్ 2023



అయ్యో..!!

చేతికొచ్చిన పంటంతా నేలపాలాయే..

నవతెలంగాణ -గజ్వేల్

యాసంగి వ్యవసాయం.. ఏటిగడ్డకు చేరని గాసం అంటూ పెద్దలు చెప్పుకునే మాటలు. యాసంగి వ్యవసాయం చేస్తే గడ్డకు చేరడం కష్టమని రైతులు కన్నీరు పెడుతూ చెప్పుకుంటున్నారు. చేన్లో ఉన్న పంట ఇంటికి వచ్చే వరకు నమ్మకం ఉండదని వారి మాట. వారం రోజులుగా కురుస్తున్న వడగళ్ల వర్షంతో సిద్దిపేట జిల్లాలో భారీగా పంట నష్టపోతుంది. వరి, మొక్కజొన్న పంటలే కాకుండా కూరగాయల పంటలు, మామిడికాయలు, జామ తోటలో తీవ్రంగా నష్టం జరిగింది. గజ్వేల్ వ్యవసాయ డివిజన్లో గజ్వేల్, కొండపాక, రాయపోల్ మండలాల్లో రెండు రోజుల కురుస్తున్న వడగళ్ల వర్షాలకు వరి పంట తీవ్రంగా దెబ్బతిన్నది. మొక్కజొన్న పంటలు సైతం దెబ్బతిన్నాయి. ఈ డివిజన్లో 7 వేల ఎకరాల 12 గుంటలలో వరి పంట నష్టపోయింది. 5500 మంది రైతులు నష్టపోయారు. 274 ఎకరాల మొక్కజొన్న పంట నష్టపోయింది. 150 మంది రైతులు నష్టపోయారు. వడగళ్ల వర్షాలు చూసి రైతులు బోరుమని కన్నీరు పెడుతున్నారు. కొంతమంది ధాన్యం ఆరబెట్టుకుంటున్నగా మరి కొంత మంది నోటికొచ్చి పంటను కొయ్యడానికి సిద్ధమవుతుండగా ఆ కాళ్ల పిడుగుల వడగల్లు వచ్చి తనకపోతున్నాయి. దీంతో రైతుల నోట్లో మట్టి కొట్టినట్లు అయితుంది. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నివేదికలు అందిస్తున్నారు. వరి మొక్కజొన్న కాకుండా మామిడి తోటలు 300 ఎకరాలు, జామ తోటలు 260 ఎకరాలు నష్టపోయినట్లు ఆర్టికల్చర్ అధికారులు అంచనా వేస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో మామిడి జామ తోటలు చాలా వరకు ఉన్నాయి. అంతేకాకుండా కోళ్ల ఫారాలు వేసుకొని జీవిస్తున్న రైతులకు వడగళ్ల వర్షాల వల్ల రేకుల షెడ్లు దెబ్బతిని కోళ్ళ ప్రాణాలు కోల్పోయాయి. కోళ్ల నష్టం చాలావరకు జరిగింది. పౌల్ట్రీ రైతులను కూడా ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. బుధవారం గజ్వేల్ వ్యవసాయ డివిజన్లో అధికారులతో కలిసి తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాస్ శ్రీనివాస్ పలు మండలాల్లో పర్యటించారు. ఎక్కడికి వెళ్లినా రైతుల కళ్ళలో నీళ్లు వస్తున్నాయని, రైతులను ఆదుకోవాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

సైకాలజిస్ట్ విద్యార్థిని ఉరేసుకొని ఆత్మహత్య

బీడీఎల్ భానూర్ టౌన్ షిప్ లో ఘటన

నవతెలంగాణ - పటాన్ చెరు



తను చదివే చదువుపై ఇష్టం లేక ఓ విద్యార్థిని ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన మండలంలోని బీడీఎల్ భానుర్ టౌన్ షిప్ లో చోటుచేసుకుంది. బి డిఎల్ పోలీసుల కథనం మేరకు మండలంలోని బీడీఎల్ భానూరు టౌన్షిప్‌లో నివసిస్తున్న శ్రీనివాస్ రాజు కూతురు తేజస్వి(25) కర్ణాటక రాష్ట్రంలోని మణిపాల్ యూనివర్సిటీలో సైకాలజిస్ట్ (పీజీ) చదువుతోంది. రెండు రోజుల క్రితం కుటుంబంతో కలిసి అన్నవరం వెళ్లి మంగళవారం మధ్యాహ్నం బీడీఎల్ టౌన్షిప్ ఇంటికి రావటం జరిగింది. మధ్యాహ్నం ఫ్రెష్అప్ అయిన తర్వాత తన గదిలోకి వెళ్లి సుమారు రెండున్నర గంటల సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడింది. బీడీఎల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పూర్వపరాలను పరిశీలించారు. సైకాలజిస్ట్ చదువు ఇష్టం లేకనే ఆత్మహత్య చేసుకున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. బీడీఎల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

29న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఈనెల 29న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బుధవారం ఐలు జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదగా వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐలు ఉమ్మడి మెదక్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. న్యాయవాదులపై రోజు రోజుకీ దాడులు పెరిగిపోతున్నాయని.. న్యాయవాదులకు రక్షణ చట్టం తీసుకురావాలని తదితర అంశాలపై ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలని న్యాయవాదులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, జోష్ నారాయణ, కష్ణ, కేఎస్.భాస్కర్ మహమ్మద్ నిజాముద్దీన్, శ్రీనివాస్, దత్తాత్రేయ, అరుణ కుమారి, రాములు, రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జోగిపేటలో ఫ్లెక్సీల వివాదం

ఇరు పార్టీల నాయకులు పీఎస్‌లో ఫిర్యాదు

నవతెలంగాణ జోగిపేట



అందోలు-జోగిపేట మున్సిపాల్టీలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య ఫ్లెక్సీల వివాదం.. పోలీస్ స్టేషన్లో ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకునే వరకు వెళ్లింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల సత్యనారాయణ జోగిపేటలోని జోగినాథ్ చౌరస్తా వద్ద ఇటీవల ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఈనెల 25న జోగిపేటలో బీఆర్ఎస్ ప్లీనరీ సందర్భంగా సదరు ఫ్లెక్సీని తొలగించి, ఆ స్థానంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన శ్రీధర్ పేరుతో ఫ్లెక్సీని ఏర్పాటు చేయడం వివాదానికి కారణమైంది. ప్లీనరీ పూర్తవ్వడంతో బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీని తొలగించాలని, మరల తన ఫ్లెక్సీని ఏర్పాటు చేసుకుంటానని బీఆర్ఎస్ నాయకులకు సత్యనారాయణ చెప్పడంతో వారు ఒప్పుకోలేదు. దీంతో జోగినాథ చౌరస్తా వద్ద ఇరుపార్టీ నాయకుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచే సుకుంది. దీంతో కొద్దిసేపు చౌరస్తా వద్ద ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ సామ్యానాయక్ సంఘటన స్థలానికి చేరుకుని ఇరుపార్టీల నాయకులకు నచ్చజెప్పారు. ఎస్ఐ అక్కడి నుంచి కమిషన్ తిరుపతికి ఫోన్ చేసి అక్కడికి రప్పించి, జరిగిన విషయాన్ని వివరించారు. ఏ పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీలను వారి కార్యక్రమాలు పూర్తికాగానే తొలగిస్తున్నామన్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీని తొలగించేందుకు కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించగా, అడ్డుకున్న తనపై దాడిచేశారని పోలీస్ స్టేషన్‌లో శ్రీధర్ ఫిర్యాదు చేయగా, తమ ఫ్లెక్సీని ఎందుకు తొలగించారని అడిగినందుకు తమపై బూతు మాటాలు తిట్టారని సత్యనారాయణ ఫిర్యాదు చేశారు. ఇదిలావుండగా వివాదాన్ని సద్దుమణిగించే ప్రయత్నంలో భాగంగా ఇరువర్గాలకు సర్దిచెప్పే ప్రయత్నం చేసిన తనపై బీఆర్ఎస్ నాయకుడు సార శ్రీధర్ కులంపేరుతో దూషించడంతో పాటు బూతులు తిట్టాడని దళిత సంఘాల నాయకులు తుడుం యాదయ్య పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్న పేట మండలం గోవర్ధనగిరి, ధర్మారం, నందా రం, రామవరం,కేస్ నాయక్ తండా, గొల్లకుంట, అంతకపేట, జనగాం, చౌటపల్లి, పెద్ద తండా, మంచినీళ్ల బండ గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, జడ్పిటిసి భూక్యమంగా, మాజీ జెడ్పిటిసి బీలు నాయక్ , తాసిల్దార్ సంజీవ్ కుమార్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సాంబరాజు, ఏపీఎం శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మార్కెట్ ఇన్చార్జిలు, రైతులు తదితరులు పాల్గొన్నారు

అన్నదాతా.. అధైర్యపడకు

- నోటికాడి బుక్క జారిపోయినట్టు అయింది
- ప్రభుత్వం అండగా ఉంటుంది
- అకాల వర్షంతో నష్టపోయిన పంటలను పరిశీలించిన మంత్రి హరీశ్‌రావు
- వరి పంటను చూసి కన్నీళ్లు పెట్టుకున్న మహిళలు

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

ఆరుగాలం కష్టం చేసి పంట పండించి నోటి కాడికి వచ్చే సమయంలో అకాల వర్షంతో రైతులకు తీవ్ర నష్టం జరిగిందని, రైతులు అధైర్య పడవద్దని మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలంలో నాంచార్ పల్లి, బక్రీ చెప్యాల, పొన్నాల, ఏన్సాన్పల్లి గ్రామాలలో బుధవారం మంత్రి హరీశ్‌రావు పర్యటించారు. అకాల వర్షంతో నష్టపోయిన పంటలను కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి రైతులను ఓదార్చి అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని సూచించారు. ఇది రైతు ప్రభుత్వం అని కేసీఆర్ రైతులకు ఎప్పుడు అండగా ఉంటాడని ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని రైతులకు ధైర్యం చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే వడగండ్ల వాన పడ్డ ప్రాంతాల్లో మొదటి దశలో పర్యటించి దేశంలో ఎక్కడా లేని విధంగా ఎకరానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారని మంత్రి తెలిపారు. పంటలు నష్టపోయిన రైతుల వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రభుత్వానికి వెంటనే పంపాలని అధికారులను ఆదేశించారు. రైతుబంధు ఇచ్చి, నాణ్యమైన కరెంటు ఇచ్చి రైతులు సంతోషంగా ఉండాలని ప్రభుత్వం కృషి చేస్తే వర్ష ప్రభావంతో నోటి కాడికి వచ్చిన బుక్క జారిపోయినట్లు వడగండ్ల వాన ప్రకృతి వైపరీత్యంలో రైతులకు తీవ్ర నష్టం చేసిందన్నారు. సిద్దిపేట జిల్లాలోనే ఇప్పటికే 35 వేల ఎకరాల పంట నష్టం జరిగినట్లు వివరాలు వచ్చాయన్నారు. మంగళవారం రాత్రి జరిగిన ప్రకృతి వైపరీత్యంతో ఎంత నష్టం జరిగిందనే వివరాలు తెలుసుకుని రైతులను ఆదుకుంటామన్నారు. భవిష్యత్తులో నెలముందే పంట కోత తెచ్చుకోగలిగితే ప్రకృతి వైపరీత్యం నుంచి తప్పించుకునే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. వానాకాలం పంట ఒక నెల ముందు జరుపుకుంటే ఈ ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోకుండా ఉంటామని హితవు పలికారు.

మంత్రిని చూడగానే బోరున విలపించిన రైతులు

అకాల వర్షంతో నష్టపోయిన పంటలను పరిశీలించడానికి మంత్రి వస్తున్నాడని తెలుసుకున్న రైతులు తమ పంటపొలాల వద్దకు చేరుకున్నారు. మంత్రి అక్కడికి చేరుకోగానే అతడిని చూసి దుఃఖాన్ని ఆపుకోలేక బోరున విలపించారు.



రైతన్నల కష్టాలను చూసి తోడు వచ్చిన ప్రజాప్రతినిధులు కూడా కంటనీరు పెట్టుకున్నారు. రైతులను అక్కున చేర్చుకున్న మంత్రి ప్రభుత్వం అండగా ఉంటుందని అధైర్యపడవద్దని సహనం కోల్పోవద్దని భరోసా ఇచ్చారు.

నవతెలంగాణ సిద్దిపేటరూరల్: అకాల వర్షాల కారణంగా వడగళ్లతో పంట నష్టపోయిన రైతులను కాపాడుకుంటామని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెంకటాపూర్, బుస్సాపూర్, ఇర్కోడ్, తోర్నాల గ్రామాల్లో కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో దెబ్బతిన్న వరి, కూరగాయల పంటల ను కలెక్టర్ జీవన్ పాటిల్ తో కలిసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల వారీగా ఉన్న ఏఈవోలు ద్వారా పంట నష్టం సంబంధించి వివరాలను తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ రైతులను ముందుకు తీసుకుపోతున్న క్రమంలో అకాల వర్షం కారణంగా చేతికందిన పంటను రైతులు నష్టపోవడం జరుగుతుంది. ఈ విషయం పై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని జిల్లాల మంత్రులు, కలెక్టర్లతో మాట్లాడి రైతులకు జరిగిన పంట నష్ట వివరాలను సేకరించాలన్నారు. అర్హులైన నష్టపోయిన రైతుకు ఎకరానికి రూ. 10 వేల చొప్పున నష్ట పరిహారాన్ని చెల్లిస్తామని అన్నారు. చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపీపీ శ్రీదేవి చంద్రరావు, వైస్ ఎంపీపీ యాదయ్య, సర్పంచులు లక్ష్మీ మల్లయ్య, సదాశివరెడ్డి, దేవయ్య, ఎంపిటిసిలు ఎర్ర ఎల్లం, బాబు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఏఈఓ పరశురాం రెడ్డి, ఏఈఓ సాయి, గీత, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: పంట చేతికి వొచ్చే సమయంలో వడగండ్ల వర్షం మూలంగా రైతులకు తీరని నష్టం వాటిల్లిందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని వడగండ్ల మూలంగా నష్టపోయిన వర్ద రాజ్ పల్లి, గోవర్ధనగిరి, గుడికందుల గ్రామాల్లో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తో కలిసి మంత్రి పంటలను పరిశీలించారు. వర్ధరాజ్ పల్లి లో టమాటా తోటను, గోవర్ధనగిరి, గుడికందుల గ్రామాల్లో వరి పంటను పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రిని చూసి రైతులు బోరుమని విలపించారు. చేతికి వొచ్చిన పంట కళ్ళ ముందే నేల పాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు లను ఓదార్చిన









మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మీకు అండగా ఉన్నారన్నారు. అధై ర్య పడొద్దని ఆయన భరోసా ఇచ్చారు. ఎకరాకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ఘన పుర్, ఎల్లారెడ్డి పేట, పెద్దమాసాన్ పల్లి, బండారు పల్లి తదితర గ్రామాల రైతులకు పరిహారం అందిస్తామన్నారు. వర్ధరాజ్ పల్లి నుండి మర్రి కుంట రోడ్డును బీటీగా మార్చాలని మంత్రి దృష్టికి సర్పంచ్ చెత్రి రాజవ్వ తీసుకెళ్లగా మంత్రి సాను కూలంగా స్పందించారు. తహసీల్దార్ జహీర్, వ్యవసాయాధికారి మోహన్,ఆర్ఐ అశోక్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సొసైటీ చైర్మన్ కె హరికృష్ణా రెడ్డి, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, రైతు బంధు అధ్య క్షుడు బోధనం కనకయ్య, కో అప్షన్ సభ్యులు ఎండీ కలీమోద్దీన్, సర్పంచ్లు తోయేటి ఎల్లం, చెత్రి రాజవ్వ, గంగానిగాళ్ల మల్లయ్య, మండల యూత్ అధ్యక్షుడు మాదాసు అరుణ్ కుమార్, ఉప సర్పంచ్లు రాజిరెడ్డి, రమేష్, నాయకులు చిలువేరి మల్లారెడ్డి, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, బక్క కనకయ్య, మెట్టు స్వామి,జనార్ధన్ రెడ్డి,బైరయ్య, కనకయ్య, బోయిని శ్రీనివాస్, పులిరాజు, బైరాగౌడ్, బైరారెడ్డి, దుబ్బాక కనకయ్య, నంట పరమేశ్వర్ రెడ్డి, బాల్ రెడ్డి, బాలరాజు, స్వామి రెడ్డి, రాఘవులు, శ్రీనివాస్ రెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లిస్తాం

నవతెలంగాణ-మద్దూరు: అకాల వడగండ్ల వర్షంతో పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లిస్తామని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. మద్దూరు దూల్మిట్ట మండలంలోని లద్నూరు రేబర్తి వల్లంపట్ల బైరాన్ పల్లి బెక్కల్ తోర్నాల దూల్మిట్ట లింగాపూర్ గ్రామాలలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి తో కలిసి పంట నష్టాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అకాల వడగండ్ల వర్షంతో పంట నష్టపోయిన ప్రతి రైతు పంటకు ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని ఆయన తెలిపారు ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద ప్రతి ఎకరాకు 10000 రూపాయలు అందిస్తుందని నష్టపరిహారం కింద మరో 20000 అందిస్తుందని ఆయన తెలిపారు కేంద్రం నుండి 30 వేల నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు పంట నష్టం పై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి లు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన అన్నారు రాష్ట్రంపై ప్రేమ ఉంటే ఈ ఇద్దరు ఎంపీలు కేంద్రం నుంచి రావాల్సిన నిధులను తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు జనగామ నియోజకవర్గంలో వడగండ్ల వర్షాలు పడి పంటలు నష్టపోవడంతో జనగామ నియోజకవర్గంలో జరిగే బిఆర్ఎస్ ప్లీనరీ సమావేశాన్ని వాయిదా వేయాలని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు వాయిదా వేసి క్షేత్రస్థాయిలో రైతుల పంట పొలాలను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు పంట నష్టపోయిన రైతుల వివరాలను వెంటనే సర్వే చేసి ప్రభుత్వానికి అందించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ మంద యాదగిరి పిఎసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి సర్పంచులు నాంపల్లి సవిత చంద్రశేఖర్ జీడి కంటి సుదర్శన్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి తాళ్లపల్లి రాజమ్మ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆకుల యాదగిరి ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య పాల్గొన్నారు

పంట నష్టాన్ని పరిశీలించిన సీపీఎం నాయకులు

నవతెలంగాణ మద్దూరు: మద్దూరు మండలంలో ఇటీవల కురిసిన అకాల వడగండ్ల వర్షానికి పంట నష్టపోవడంతో సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి ఆధ్వర్యంలో బుధవారం పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలేటి యాదగిరి మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట అకాల వడగండ్ల వర్షంతో నేల పాలు కావడంతో రైతన్నల కళ్ళలో కన్నీరే మిగిలిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సర్వే చేయించి ప్రతి ఎకరాకు 50 వేల నష్టపరిహారాన్ని ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు.











అకాల వర్షం.. అన్నదాత అతలాకుతలం

- ఈదురు గాలులతో రాళ్ల వర్షం
- వేలాది ఎకరాల్లో చెతికోచ్చిన పంట నేలపాలు
- లబోదిబోమంటున్న రైతులు

నవతెలంగాణ కొండపాక

అకాల వర్షంతో అన్నదాతలు అతలాకుతలమయ్యారు. మండల వ్యాప్తంగా బుధవారం రాత్రి భారీ ఈదురు గాలులతో ఉరుముల మెరుపులతో కూడిన రాళ్ల వర్షం అన్నదాతల్ని ఆగం చేసింది. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి మండల పరిధిలోని ఆయా గ్రామాలలో సుమారు 4 వేల ఎకరాలపైచిలుకు పంటలు దెబ్బతిన్నాయి రెక్కలు మొక్కలు చేసుకొని పండించిన వరి ధాన్యం తడిసిపోవడంతో అన్నదాతలు ఆరుగాలం కష్టించి పండించిన వరి పంట చేతికి వచ్చిన తరుణంలో కొనుగోలు కేంద్రలకు చేరడానికి ముందు కళ్ళలో అరబోసిన ధాన్యం తడిసి ముద్దైంది. వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. వరి, మొక్కజొన్న,ఉద్యాన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఆరబోసిన ధాన్యం వరదపాలైంది.నానా కష్టాలు పడి పండించిన దాన్యం చేతికి వచ్చిన దశలో వరుణుడు కరుణించక నానా కష్టాలు పడుతున్నారు వరి ధాన్యం చేతికి వచ్చి రైతుల కష్టాలు తీరుతాయో లేదని రైతుల గుండెల్లో గుబులు మొదలైంది. ఇప్పటికే మోగి పురుగు, చంబోరా వాటితో దిగుబడి తగ్గింది, ఎకరానికిసుమారు(45) నుండి 48 సంచుల వరకు వెళ్ళే దాన్యం 30 సంచులు కూడా వెళ్లడం లేదని దీనికి తోడు రైతులపై పగబట్టినట్లు వరుణుడు సహకరించడం లేదని పెట్టిన పెట్టుబడి వస్తుందో లేదో రైతుల గుండెల్లో గుబులు మొదలైంది. మండలంలో దెబ్బతిన్న వరి పంటలను ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య ఎంపిటిసి బాలాజీ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నూనె కుమార్ ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు దెబ్బతిన్న పంట పొలాలను అధికారులతో కలిసి పరిశీలించారు

నవతెలంగాణ వెల్దుర్తి: చెడగొట్టు వానలతో రైతన్నలకు అపార నష్టం వాటిల్లింది. ఈదురు గాలులకు మామిడికాయలు నేలరలడంతో లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన మామిడికాయల వ్యాపారస్తులు లబోదిబోమంటున్నారు మంగళవారం ఉదయం నుంచి 4 గంటల వరకు ఎండతో పాటు ఉక్క పోత విపరీతంగా ఉండి 5 గంటల ప్రాంతంలో ఓ కుమ్మడిగా కారు మేఘాలు కమ్ముకొని నలువైపుల నుండి ఈదురు గాలులతో పాటు వర్షం ఏకమై ఉప్పెనలాగా వచ్చి రైతన్నలను ముంచేసింది. బుధవారం రైతులు మామిడికాయల యజమానులు ఇచ్చిన సమాచారం మేరకు వ్యవసాయ అధికారులు సంఘటన చేరుకొని నష్టాన్ని అంచనా వేసే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు యాసంగి కాలంలో ఆరుగాలం కష్టించి పండించిన పంట కోత కోసి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి అమ్ముకునే ప్రయత్నంలో రాశులు తడిసి ముద్దాయి వడ్ల రాశులపై కప్పిన టాపర్లు ఎగిరి జడ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెల్దుర్తితో పాటు మాసాయిపేట రామంతపూర్ పరిసరాల్లో ఉప్పు లింగాపూర్ అచ్చంపేట్ హకీంపేట్ కొప్పులపల్లి బొమ్మారం దామరంచ ధర్మారం గ్రామాల్లో అపార నష్టం జరిగినట్లు వ్యవసాయ అధికారులు అంచనాలు వేస్తున్నారు. విద్యుత్ స్తంభాలు నేలకొరిగి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు.

నవతెలంగాణ-తొగుట: మండల వ్యాప్తంగా సాయంత్రం కురిసిన బారి గాలి వానకు రోడ్లపై, విద్యుత్ స్తంభాలపై బారి చెట్లు విరిగి పడ్డాయి. గ్రామలన్ని రాత్రి నుండి విద్యుత్ లేక ప్రజలు అవస్థలు పడ్డారు. ఎల్లారెడ్డి పేట,మెట్టు ప్రాంతంలో రోడ్లపై చెట్లు విరిగి పడడంతో గజ్వేల్, తొగుట, సిద్దిపేటకు, ఆయా గ్రామాలకు వెళ్లే ప్రయా ణికులు రాత్రి పూట కావడంతో చీకటిలో ఎటు వెళ్లలో తెలియక అనేక ఇబ్బందులు పడ్డారు. రెండు వైపులా రోడ్డుపై లారీలు, ట్రక్కులు దాదాపు కిలో మీటర్ వరకు నిలిచిపోయాయి. నిన్న రాత్రి నుండి వాహనాల డ్రైవర్లు రోడ్డుపై తిండి,నిద్రలేక అవస్థలు పడుతున్నారు. రాత్రి నుండి అటువైపు చూడని ఆర్ అండ్ బి అధికారులు నిద్రమత్తులో ఉన్నారని, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయాగ్రామల ప్రజలు మండి పడుతున్నారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటల తరువాత చెట్లను కట్ చేసి మెట్టు నుంచి టక్కులు, లారీలను పంపించారు.

నవతెలంగాణ- కొల్చారం : తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి, పంట నష్టపరిహారం అందించి ఆర్థికంగా ఆదుకోవాలని రైతులు రాష్ట్ర ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. మంగళవారం రాత్రి కురిసిన వడగళ్ల వర్షానికి కొల్చారం మండలంలోని వివిధ గ్రామాల్లో వరి పంటలతో పాటు మామిడి పంటలు సుమారు 550 ఎకరాల మేరకు నష్టం వాటిల్లిందని అధికారులు చెబుతున్నారు. బుధవారం తహశీల్దార్ చంద్రశేఖర్‌తో పాటు మండల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి సంబంధిత పంట నష్టం వివరాలను నమోదు చేసుకున్నారు. ప్రధానంగా వరిగుంతం, చిన్న ఘనపూర్, సంగాయిపేట, రంగంపేట, పైతర, కోనాపూర్, వై మాందాపూర్, ఎనగండ్ల గ్రామాల్లో రైతులు వరి పంటలను ముందస్తుగా కోతలు ప్రారంభించి ధాన్యాన్ని కల్లాల్లో ఆరబెట్టారు. వర్షం రావడం పట్ల ధాన్యం పూర్తిస్థాయిలో తడిసి ముద్దయింది. టార్పాలిన్లు లేక రైతులు దిక్కుతోచని స్థితిలో ఆందోళన వ్యక్తం చెందుతున్నారు. రంగంపేట సహకార సంఘం పరపతి ఆవరణలో గత రెండు రోజులుగా రైతులు ఆరబెట్టిన ధాన్యం తడిసిపోవడంతో తహశీల్దార్ చంద్రశేఖర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు మనోధైర్యాన్ని కల్పించారు. రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పంట నష్ట పరిహారంపై పూర్తిస్థాయిలో వివరాలను సేకరిస్తున్నామని భరోసా కల్పించారు.

నవతెలంగాణ - నార్సింగి: నార్సింగి మండలంలోని గ్రామాలలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి రైతులకు భారీ నష్టం వాటిల్లింది. వర్షం, వడగళ్ల తాకిడికి పొలాల్లో ధాన్యం రాలిపోయింది. కోతలు చేసి ఆరబెట్టిన ధాన్యం సైతం వాన నీటికి కొట్టుకుపోయింది. ఒక్క రాత్రి కురిసిన వర్షానికే రైతులకు కన్నీళ్లను మిగిల్చింది. రైతులు వరి కోతలు పెట్టి వారం పది రోజులు అవుతున్నా ఐకేపి గానీ, సొసైటీ వాళ్ళు గానీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడం వల్ల నష్ట పోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐకేపి, అగ్రికల్చరల్ సొసైటీ వాళ్ళు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై స్పష్టత ఇవ్వలేక పోతున్నారని, పరిస్థితులు ఇలాగే కొనసాగితే తమ గతేంటని, లాభం మాట అటుంచితే కనీసం పెట్టు బడి కూడా వచ్చే పరిస్థితి కనబడడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదు



పంట కోసి వారం రోజులైంది. ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదు. కనీసం కొనుగోలు ఎప్పుడు మొదలు పెడతారన్న దాని పై స్పష్టత లేదు. వర్షానికి ధాన్యం తడిసి పోయింది, టాపర్లు అద్దెకు తెచ్చుకుని కప్పుకోవాల్సి వస్తుంది. అది అదనపు భారం. చేతి కందిన పంట ఏమవు తుందోనని ఆందోళన కలుగుతుంది.

- సాప రాజు, రైతు. నార్సింగి గ్రామం


తడిసిన ధాన్యం కొంటాం



గత రాత్రి కురిసిన అకాల వర్షం వల్ల నష్టం వాటిల్లిన మాట వాస్తవం. మండలంలో 825 ఎకరాలలో వరి పంటకు నష్టం జరిగింది. ఒక ఇల్లు పూర్తిగా, మరొకటి పాక్షికంగా దెబ్బతిన్నాయి. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తాం. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసు కుంటాం.

- సత్యనారాయణ, తహసీల్దార్

నవతెలంగాణ 2 సంగారెడ్డి
గురువారం 27 ఏప్రిల్ 2023



బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

నవతెలంగాణ-జహీరాబాద్



మొగుడంపల్లి మండల కేంద్రానికి చెందిన సంజు కుమార్ అనే వ్యక్తి ఇటీవలే ప్రమాదంలో మృతి చెందాడు. కాగా అతనికి బీఆర్ఎస్ క్రియాశీల సభ్యత్వం ఉండడంతో.. మృతునికి సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీలు, పోస్టుమార్టం రిపోర్టులను బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ విభాగానికి పంపంచారు. దీంతో అతనికి పార్టీ ఇన్సూరెన్స్ కింద రూ.2లక్షలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కును మృతుని నామిని అయిన స్వాతికు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మొహమ్మద్ కుతుబుద్దిన్, మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన చింతా ప్రభాకర్

నవతెలంగాణ-సదాశివపేట



రేపు(శుక్రవారం) ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ప్రారంభించనున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను బుధవారం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. నిర్మాణం పూర్తి అయిన గృహాలకు సంబంధించిన మౌలిక వసతులైన విద్యుత్, మంచినీటి సరఫరా, డ్రైనేజ్ తదితర ఏర్పాట్లను త్వరగా పూర్తిచేసి ప్రారంభోత్స వానికి సిద్ధం చేయాలని అధికా రులను ఆదేశించారు. తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతా గోపా ల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రస్తుత కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, కౌన్సిలర్‌లు ఇంద్రమోహన్ గౌడ్, చౌదరి ప్రకాష్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి వీరేశం, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు ఖలీమ్ పటేల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సుధీర్‌రెడ్డి, నాయకులు మొబీన్, సమీ, శ్రీశైలం, సత్యంగౌడ్, ఆర్ఐ గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్లు ఊడుస్తూ వీఓఏల నిరసన



ఝరాసంగం



జహీరాబాద్



జోగిపేట



గుమ్మడిదల



కొండాపూర్

నవతెలంగాణ-ఝరాసంగం, జహీరాబాద్

సమస్యల పరిష్కారానికి ఐకేపీ వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారానికి పదో రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా బుధవారం రోడ్లను ఊడుస్తూ వీవోఏలు నిరసన తెలిపారు. కాగా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె ఆపోబోమని వారు తేల్చి చెబుతున్నారు.

జహీరాబాద్, ఝరాసంగంలో వీవోఏలు చేపట్టిన సమ్మెల్లో వీవోఏల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు పాల్గొని సమ్మెకు మద్దతు తెలిపారు. అనతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు ఐకేపీ వీవోఏలతో వెట్టి చాకిరీ చేస్తుయిస్తున్నా యని ఆరోపించారు. వారిని సెర్ప్ ఉద్యోగులు గా గుర్తించాలని.. కనీస వేతనం రూ.26వేల రూపాయలు ఇవ్వాలన్నారు. పది లక్షల రూపా యల సాధారణ, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనల్లో ప్రధాన కార్యదర్శి ముస్తఫా, జిల్లా కోశాధికారి మల్లన్న, జహీరాబాద్ సీఐటీయూ డివిజన్ కార్యదర్శి మైపాల్, మండల అధ్యక్షురాలు పద్మారాణి, వీఓఏలు మంజుల,అశోక్,అన్నపూర్ణ, మజీద్,లక్ష్మీ, అనుసుజ, గొల్ల నర్సింలు, అంజలి, సిద్దన్న, మహ్మద్, సూరొడ్డి, సిరాజ్, రాజు పటేల్, మహమ్మద్, సోఫియోద్దీన్, నర్సింలు, సంధ్యా రాణి, మాధవి అనిత పద్మ నిగంమ్మ మరియమ్మ, నాగమణి, వసంత, రాములు, పుష్పలత పాల్గొన్నారు.

జోగిపేట : మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట రోడ్లు ఊడ్చి వీవోఏలు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో సీఐటీయూ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్, ఐకేపీ వీఓఏల జిల్లా కోశాధికారి మల్లన్న, వీఓఏలు ఆంజనేయులు వాసవి విజయ అశోక్ స్వప్న సునీత సువర్ణ లక్ష్మి కవిత అనిత రేణుక మానస భాగయ్య, పోచయ్య, సంజీవ్, ఫహీం, లాయక్ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : తమ సమస్యల పరిష్కారం కోరుతూ పదోరోజున మండల కేంద్రంలో వీవోఏలు సమ్మె చేశారు. వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి.. ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. వడ్ల కొనుగోలుతో పాటు వివిధ పనులను తాము చేస్తున్నామని.. వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి వీవోఏల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ నిరసనలో మండల వివోఏల సంఘం అధ్యక్షురాలు మాధవి, ఉపాధ్యక్షులు కల్పన, కార్యదర్శి విధయ, ట్రెజరర్ విజయలక్ష్మి, సహాయ కార్యదర్శి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

కొండాపూర్ : ఐకెపి వీవోఏల పదోరోజు సమ్మెలో రోడ్లు ఊడ్చి నిరసన తెలిపారు. ఈ నిరసనలో సీఐటీయూ మండల కన్వీనర్ బాబురావు పాల్గొని మాట్లాడారు. వీవోఏల సమస్యల పరిష్కారం చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని మండిపడ్డారు. పదిరోజులుగా సమ్మె నిరవధిక సమ్మె చేస్తున్నా. ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. వీవోఏలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయిస్తున్నాయని ఆరోపించారు. వారందరినీ వెంటనే సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. గౌరవ వేతనం కాకుండా.. కనీస వేతనాన్ని అమలు చేయాలన్నారు. కాగా సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మె విరమించబోయేది లేదని వీవోఏలు తేల్చి చెప్పారు. వీవోఏల సంఘం మండల కార్యదర్శి శీను, మండల అధ్యక్షులు సంజీవులు, సహాయ కార్యదర్శి ప్రవీణ్, మధుకర్, రమేష్,లక్ష్మి అశ్విని, సంగీత, మాధవి, అన్నపూర్ణ, రజిత ఉన్నారు.

విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు

- టామ్ కామ్ వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తులకు ఆహ్వానం
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ-సంగారెడ్డి



అర్హత, నైపుణ్యం కలిగిన సెమీ స్కిల్డ్ కార్మికులకు తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) ద్వారా విదేశాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టామ్ కామ్ ద్వారా గల్ఫ్ దేశాలతో పాటు ఆస్ట్రేలియా, జర్మనీ, మలేషియా ,యూకే వంటి వివిధ దేశాలలో ఉపాధి అవకాశం కల్పించనున్నట్లు తెలిపా రు. తమ కెరీర్‌ని మార్చుకోవాలనుకునే నిరుద్యోగ యువత/ఉద్యోగులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. సిఎన్‌సి/ఫస్ట్ క్లాస్ మెకానిస్ట్, సెక్యూరిటీ సిస్టమ్స్ టెక్నీషియన్స్, అడ్మినిస్ట్రేటర్స్, ప్రాజెక్ట్ మేనేజర్, కన్సల్టెంట్స్, ఐటీ సపోర్ట్, టెక్నికల్ సూపరి ండెంట్స్, సాఫ్ట్వేర్ డెవలపర్స్, సాఫ్ట్వేర్ ఇంజనీర్స్, వెల్డర్, హెవీ ట్రావెలింగ్ వెహికల్ డ్రైవర్, క్లీనర్/జనరల్ హెల్పర్ తదితర ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. టామ్ కామ్ వెబ్‌సైట్‌లో ఆయా దేశాలలో గల ఉద్యోగాల వివరాలు, అర్హతలు వేతనంకు సంబంధించిన పూర్తి వివరాలు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు టామ్ కామ్ వెబ్సైట్ ద్వారా, లేదా మొబైల్‌లో యాప్ డౌన్లోడ్ చేసుకుని నమోదు చేసుకోవచ్చని, లేదా hrm-tomcom-letf@telangana మెయిల్ ద్వారా తమ రెజ్యూమ్‌ను పంపవచ్చు అన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో నేరుగా గాని, ఫోన్ నెంబర్ 08455-271010లో సంప్రదించవచ్చన్నారు.

భగీరథ మహర్షి జయంతోత్సవాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

నేడు(గురువారం) జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న భగీరథ మహర్షి జయంతిని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ బుధవారం ఓ ప్రకటనలో కోరారు. భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకుని వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో అధికారికంగా జయంతోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నేటి ఉదయం 10 గంటలకు సమీకృత కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోని గ్రీవెన్స్ హాల్లో జయంతోత్సవం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధి కారులు, వివిధ సంఘాల నాయకులు హాజరు కానున్నట్టు తెలిపారు. కావున వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు, అధికారులు ,ఉద్యోగులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.



ప్రారంభోత్సవ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మునిపల్లి

ఈనెల 29న మునిపల్లి మండలంలోని చిన్నచెల్మడ వద్ద సంగమేశ్వర ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ప్రారంభం చేయనున్నందున.. ఆ స్థలాన్ని అందోల్ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ బుధవారం పరిశీలించారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ విజయభాస్కర్, నాయకులు మొగులయ్య చంద్రయ్య శశి కుమార్, అధికారులు ఉన్నారు.



రేఖాదేవి కుమార్తె వివాహానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్‌కి చెందిన రేఖాదేవి మాఅంబి మహిళా సంఘం సభ్యురాలు రేఖాదేవి కుమార్తె వివాహ విషయాన్ని సందీప్ షా, దీనానాద్ ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎమ్మెల్యే తన సొంత నిధులు రూ.15,000ను వివాహానికి ఆర్థిక సాయంగా అందజేశారు. సాయం చేసిన ఎమ్మెల్యేకి వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దుర్గావతి దేవి, సుశీలా దేవి, శాంతి దేవి తదితరులు పాల్గొన్నారు.



ప్లీనరీకి పిలువకుండా అవమానించారు

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడికి అందోల్ జడ్పీటీసీ ఫిర్యాదు

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ప్లీనరీ సమావేశానికి తనను ఆహ్వానించకుండా అవమానించారని అందోల్ జెడ్పిటిసి కే. రమేష్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చింతా ప్రభాకర్‌కు ఫిర్యాదు చేశారు. సంగారెడ్డిలో బుధవారం చింతా ప్రభాకర్‌ను ఆయన కలిసి పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్టు జెడ్పీటసీ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తరపున గతంలో అందోలు వైస్ ఎంపీపీగా, ప్రస్తుతం జెడ్పీటీసీగా తాను కొనసాగుతున్నప్పటికీ.. ఈనెల 25న జోగిపేటలో జరిగిన నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశానికి తనను ఆహ్వానిం చకుండా అవమానించారన్నారు. మూడేండ్లుగా ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించకుండా అవమానించిన సంఘటనలు ఉన్నాయ న్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటు న్నానన్నారు. దళిత ఎమ్మెల్యే అయి ఉండి, దళిత జడ్పీటీసీగా ఉన్న తనను అవమా నిస్తున్నారని ఈ విషయంలో తనకు న్యాయం చేయాలని కోరినట్టు జడ్పీటీసీ రమేష్ తెలిపారు.



పాత పంటల విత్తనాల రక్షణలో డీడీఎస్ సభ్యుల కృషి అభినందనీయం

నవతెలంగాణ-జహీరాబాద్

పాత పంటల, తృణధాన్యాల విత్తనాల పరిరక్షణలో డీడీఎస్ సభ్యులు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని ఆ సంస్థ డైరెక్టర్ వి.రుక్మిణి రావు అన్నారు. ప్రపంచ విత్తన దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక డీడీఎస్ కార్యాలయంలో జహీరాబాద్ నియోజకవర్గంలోని 26 గ్రామాలకు సంబంధించిన డీడీఎస్ సభ్యులు నిలువచేసిన విత్తన ప్రదర్శన నిర్వహిం చారు. అనంతరం ఖరీఫ్ విత్తనాలు అత్యధికంగా నిలువ ఉంచిన గుంజేటి గ్రామానికి చెందిన నర్సమ్మ చంద్రమ్మలను సన్మానించారు. రబీ పంటకు సంబంధించిన విత్తనాలు నిలువ ఉంచిన బిడకన్నే గ్రామానికి చెందిన చంద్రమ్మ మంజమ్మలను రుక్మిణిరావు సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. తమ సంస్థ చిరుధాన్యాల సంరక్షణ కోసం ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తూ వచ్చిందన్నారు. ఇకముందు కూడా నిర్వహిస్తుందన్నారు. సంఘంలోని సభ్యులందరూ కృత నిశ్చయంతో కార్యక్రమాలు నిర్వహించి ఇకముందు కూడా ప్రజల మన్ననలు పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీడీఎస్ సభ్యులు మాణిక్యం, నరసమ్మ, చంద్రమ్మ, రోజమ్మ, రాజు, యేసు, సుమిత్ర పాల్గొన్నారు.

మైనార్టీ రుణాల దరఖాస్తుదారులకు నేడు ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-జహీరాబాద్

మైనారిటీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి నేడు(గురువారం) ఉదయం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో ఇంటర్వ్యూలు నిర్వహించి.. లబ్ధిదారుల ఎంపిక చేపడుతారని మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి తెలిపారు. ఇదివరకే స్థానిక మెప్మా కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారందరూ తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో మున్సిపల్ కార్యాలయానికి సకాలంలో చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. జహీరాబాద్ పట్టణంలోని వివిధ బ్యాంకులకు సంబంధించిన అధికారులు ఈ సమావేశంలో హాజరుకాను న్నారన్నారు. ఈ సదవకాశాన్ని వినియోగించ ుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-కల్హేర్

రైతులెవరూ ఇబ్బంది పడొద్దనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని.. కాబట్టి రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఖేడ్ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. నిజాంపేటలో మండలం లోని మేఘ్య నాయక్‌తాండా గ్రామంలో జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో(డీసీఎంఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని రకాల పంటలను రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పించి గ్రామాల్లో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్నదన్నారు. కాబట్టి రైతులెవరూ దళారులను ఆశ్రయించకుండా.. వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి మద్దతు ధర క్వింటాకు రూ.2060, బీ గ్రేడ్ రెండో రకానికి రూ.2040 ఇస్తున్నదన్నారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని రైతులు పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్, ఎంపీటీసీ లింగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, సర్పంచ్ జగదీశ్వర చారి, తహసిల్దార్ మధుసూదన్ చారి, ఉపసర్పంచ్ రాంచందర్ రావు, గ్రామపంచాయతీ మెంబర్ యాదగిరి, నర్సింలు, నీలే రావు, కాశీనాథ్, గ్రామస్తుల కిష్టరెడ్డి, నర్సింలు, సత్యనారా యణ గౌడ్, రాజు, రవీందర్, రాధా కిషన్, పార్టీ సీనియర్ నాయకులు లింగాగౌడ్, ఏఈఓ వంశీకృష్ణ, డిసిఎంఎస్ సిబ్బంది యాదగిరి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనాలి
- నష్టపోయిన రైతులకు రూ.25వేలు చెల్లించాలి
- జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కే. రాజయ్య



నవతెలంగాణ-జోగిపేట

జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని, వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25వేలు చెల్లించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కూరాకుల రాజయ్య డిమాండ్ చేశారు. రాత్రి అకాల వర్షానికి జోగిపేట మార్కెట్ యార్డులో తడిసిన వడ్లను బుధవారం రైతు సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షులు యాదవ రెడ్డి, సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ తో కలిసి పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. ఆ తర్వాత మార్కెట్ కమిటీ ముందు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. గత వారం రోజుల నుంచి రైతులు మార్కెట్ యార్డ్‌లో వడ్లు తీసుకువచ్చి పడి కాపులు కాస్తున్నా.. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో.. రాత్రి వర్షానికి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఎమ్మెల్యే ముహూర్తం సమయం చూసి వడ్ల కొనుగోలు ఇస్తామని చెప్పడం సరైనది కాదన్నారు. వెంటనే యుద్ధ ప్రాతిపదికన వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించి తడిసిన ధాన్యాన్ని మొత్తం కొనుగోలు కేంద్రం ద్వారా కొనుగోలు చేయాలన్నారు. రాత్రి కురిసిన అకాల వర్షానికి జిల్లా వ్యాప్తంగా వరి, కూరగాయలు, పండ్ల తోట లు, మొక్కజొన్న, ఉల్లి లాంటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. లక్ష రూపాయల రుణమాఫీ వెంటనే మాఫీ చేసి.. కొత్త రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో రైతులను సమీకరించి జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు మల్లన్న, మొగులయ్య, మల్లేశం, శంకరయ్య, నరసమ్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పట్టా పాసు బుక్కులు అందక రైతులకు ఇబ్బందులు



నవతెలంగాణ-జహీరాబాద్

ధరణిలో దరఖాస్తులు చేసుకుని నెలలు గడుస్తున్నా.. పట్టా పాసు బుక్కులు అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.రామచంద్రం అన్నారు. వెంటనే సదరు రైతులందరికీ పట్టా పాసు పుస్తకాలు అందజేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం రామచంద్రం అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధరణిలో రైతులు దరఖాస్తులు పెట్టుకుని 4 నుంచి 5 నెలలు గడుస్తున్నా.. కొత్త పాసుబుక్‌లు రాక, ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేయకపోవడంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతులందరికీ వెంటనే పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ దరఖాస్తులను తహసీల్దార్లు నెలలుగా జిల్లా కలెక్టర్‌కు పంపకుండా.. రైతులకు అబద్ధాలు చెబుతూ మోసం చేస్తున్నారని ఆరోపించారు. వారికి పాస్ పుస్తకాలు ఇవ్వని పక్షంలో ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చంద్రన్న, ప్రకాష్, దక్షిణామూర్తి, సలీముద్దీన్, నర్సింలు, సంజీవ్, బక్కన్నపాల్గొన్నారు.

ఏప్రిల్ 29న ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్



ఈనెల 29న నిర్వహించే ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాలోమాన్ పిలుపుని చ్చారు. బుధవారం స్థానిక కోర్ట్ ఆవరణలో సంగారెడ్డి న్యాయవాది మహమ్మద్ నిజామొద్దీన్ రషీద్ ఛలో వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. న్యాయవాదుల సమస్యలపై చర్చించుటకు ఏప్రిల్ 29న ధర్నా చౌక్, ఇందిరా పార్క్, హైదరాబాద్ వద్ద ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ వారు ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పెద్దఎత్తున పాల్గొని విజవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు టి. శ్రీనివాస్, శ్రీనివాస్ ఖన్న, రుద్రయ్య స్వమి, కార్తిక్ గౌడ్, జనార్ధన్, చెంద్రశేకర్‌రెడ్డి, మహేష్‌కుమార్‌తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట





నవతెలంగాణ-న్యాల్‌కల్

గ్రామాలభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మండలంలోని వడ్డి గ్రామంలో రూ.22 .48 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించి.. వడ్డి, రాజోల గ్రామాల్లో రూ.40 లక్షల ఎస్‌డిఎఫ్ ప్రత్యేక అభివృద్ధి నిధులతో సీసీ రోడ్డు పనులకు ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. సీసీ రోడ్లతో పల్లెల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. మారుమూల గ్రామాల్లో ప్రజలకు మంచి వైద్యం అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను ప్రారంభిం చినట్టు తెలిపారు. దశలవారీగా మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేసామన్నారు. అభివృద్ధి పనులు ప్రారంభంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంజమ్మ, ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మెంబర్ బంటు రామకృష్ణ, వైస్ ఎంపీపీ గౌస్ ఎంపీటీసీ సిద్దమ్మ, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవికుమార్, సర్పంచ్‌లు అబెదబేగం, పల్లవి, ఉప సర్పంచ్ నర్సమ్మ, నాయకులు సంగమేశ్, పాండురంగరావు పాటల్, శ్రీకాంత్ రెడ్డి, రవి, రత్నం, మిథున్‌రాజ్, గుండయ్యా స్వామి తదితరులు పాల్గొన్నారు

మే డేను జయప్రదం చేయాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం

నవతెలంగాణ-సదాశివపేట



మే ఒకటో తేదీన జరిగే ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే కార్యక్రమంలో కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం కార్మికులకు పిలుపు నిచ్చారు. సదాశివపేట ఆఫీసులో బుధవారం సీఐటీయూ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మల్లేశం హాజరై మాట్లాడారు. పెట్టుబడుదారులకు అనుకూలంగా పాలక వర్గాలు పనిచేస్తున్నాయని మండిపడ్డారు. కార్మికుల శ్రమ శక్తికి విలువ లేకుండా పోతున్నదన్నారు. శ్రమ లేనిది ఈ భూ సమాజంలో ఏ వస్తువు కూడా ఉత్పత్తి కాదన్నారు. కార్మికుల శ్రమ విలువను పాలకవర్గాలు గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మికుల చట్టాలను మార్చి పెట్టుబడుదాలకు అనుకూలంగా తయారు చేస్తున్నదన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి దాని స్థానంలో 12 గంటలు పని విధానం తీసుకురావాలని ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా జిల్లాలో ఉన్న ప్రతి మండల కేంద్రాల్లో ర్యాలీలు సభల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్‌కుమార్, నాయకులు బొబ్బిలి రాజయ్య, శ్రీనివాస్, వీరేశం, సంజీవులు, నర్సింలు, పాండు, చందర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

గడ్డి మిగిలింది..

అకాల వర్షాలకు ఇత్తు లేకుండా రాలిన వడ్లు

- వరద నీటిలో కొట్టుకుపోయిన కల్లాల కాడి ధాన్యం
- ఏ రైతును పలకరించినా ఏడుపే..

> అకాల వర్షాలు అన్నదాతకు తీరని శోకాన్ని మిగిల్చాయి. రెండ్రోజులు కురిసిన వడగండ్ల వాన రైతన్నకు కడగండ్లు నింపింది. ఇవ్వాలో, రేపో కోతలు మొదలెడుదాం అనుకున్న రైతులకు.. వారి ఆర్నెల్ల కష్టాన్ని ఒక్కరాత్రిలో నీటిపాలు చేసింది. మొన్నటి సాయంత్రం వరకు వడ్ల గింజలతో కిందికి వంగిన వరి గొలుసులు.. తెల్లారి వరకే ఇత్తు లేకుండా రాలి వట్టి గడ్డి మిగలడంతో అన్నదాత గుండె పగిలింది.

నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట, మద్దూరు మండలాల్లో రెండ్రోజుల పాటు కురిసిన వడగండ్ల వర్షానికి మొత్తంగా సుమారు 12 వేల ఎకరాల వరకు పంటలు దెబ్బతిన్నట్టు అంచనా. పంటలన్నీ కోత దశలో ఉండడంతో.. విపరీతమైన నష్టం జరిగింది. గులకరాళ్ల కంటే పెద్ద పరిమాణంలో వడగండ్లు పడడంతో.. చేన్లపై ఇత్తు లేకుండా వడ్లు రాలిపోయాయి. కల్లాల్లోని ధాన్యం కూడా వరద నీటిలో కొట్టుకుపోయింది. నిన్నటి వరకు వడ్లతో కళకళలాడిన పంట చేన్లల్లో నేడు వట్టి గడ్డే మిగిలిందని రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. ఏ రైతును పలకరించినా ఏడుపే మిగిలిందంటూ వాపోతున్నారు. కూరగాయల పంటలు, మామిడి తోటలు సైతం విపరీతంగా దెబ్బతిన్నాయి. దూల్మిట్ట మండలంలోని యువరైతు చింతల రాజు సాగు చేసిన సన్నరకం వరిపంట అద్భుతంగా వచ్చిందని.. నాలుగు రోజుల క్రితమే పలువురు రైతులతో కలిసి ఓ కంపెనీ ఎంప్లాయిస్ క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. అలాంటిది నిన్న కురిసిన వర్షానికి వడ్లు మొత్తం రాలిపోయాయని ఆ రైతు వాపోతున్నారు. ఇవ్వాల కోతలు చేపట్టాలని అనుకున్నానని.. కానీ ఒక్క రాత్రిలోనే ఆశలన్నీ నేలపాలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇదే కాకుండా సుమారు నాలుగు ఎకరాల దొడ్డు రకం వరి కూడా పూర్తిగా దెబ్బతిన్నదని.. వడ్లు మొత్తం రాలి, గడ్డి మాత్రమే మిగిలిందని వాపోతు న్నాడు. పంట దెబ్బతిన్న రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని పలవురు కోరుతున్నారు.



రాలిన వడ్లు..



గొలుసు మొత్తం రాలి.. మిగిలిన గడ్డి

నవతెలంగాణ
మెదక్
గురువారం 27 ఏప్రిల్ 2023



వరి కోతలను వాయిదా వేసుకోవాలి



నవతెలంగాణ-టేక్మాల్

వరి కోతలను వాయిదా వేసుకోవాలని తహశీల్దార్ హర్దీప్ సింగ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అర్చనపల్లి ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాన్ని శంకరం పేట్ (అ) ఎడీఎ రాంప్రసాద్, టేక్మాల్ మండల తహశీల్దార్ హర్దీప్ సింగ్, డిప్యూటీ తహశీల్దార్ మధు సుధన్‌లు సందర్శించి, రైతులకు పలు సూచనలు చేశారు. వాతావరణంలో మార్పుల కారణంగా రాబోవు రెండు మూడు రోజులలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరి కోతలు వాయిదా వేసుకోంటే మంచిదన్నారు. ఇది వరకే వరి కోసిన రైతులు ధాన్యం తడిసిపోకుండ టార్పాలిన్‌తో కప్పి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

మేడే. ఒక చారిత్రక చైతన్య దినం



సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బండ్ల స్వామి

నవతెలంగాణ-గజ్వేల్ : మేడే దినోత్సవం ఒక చారిత్రక చైతన్య దినోత్సవం అని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బండ్ల స్వామి అన్నారు. 'నవ తెలంగాణ'తో మాట్లాడుతూ వెట్టి చాకిరికి గురైనప్పుడు ప్రత్యేక ఉద్యమం ద్వారా మేడే పుట్టుకొచ్చిందన్నారు. కష్టించి పనిచేసే చేతులు పిడికిలి బిగిస్తే భూకంపాలు కూడా తీసుకొస్తాయన్నారు. అనేక ఉద్యమాలకు మేడే ఊపిరి పోస్తుందన్నారు. 1886లో షికాగోలోని హెయిర్ మార్కెట్లో జరిగిన కార్మికుల ప్రదర్శన ఈ మేడేకు పునాది రాయి వేసిందన్నారు. 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో లక్షలాది మంది కార్మికులతో ఉద్యమాలు నిరసన చోటు చేసుకుని, పోలీసుల కాల్పుల్లో అనేకమంది ప్రాణాలు కోల్పోయినట్లు ఆయన గుర్తు చేశారు. ఆ గుర్తుగానే మేడే ఒకటిన కార్మిక దినోత్సవంగా నిర్వహించుకుంటామని ఒప్పందం కుదిరిందన్నారు. మేడే స్ఫూర్తితో ఉమ్మడి మెదక్ జిల్లాలో అనేక ఉద్యమాలకు ఊపిరి పోసినట్లు ఆయన గుర్తు చేశారు. కార్మికులకు కావలసిన హక్కులను సాధించడం కోసం మేడే ఉద్యమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్మికులు అనేక హక్కులను సాధించుకున్నారన్నారు. మే 1న జరిగే ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సీఈఐఆర్‌తో పోయిన ఫోన్‌ల రికవరీ

జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని



నవతెలంగాణ-రామాయంపేట

కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) వెబ్ సైట్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్లను త్వరితగతిన తిరిగి రికవరీ చేయవచ్చని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని తెలిపారు. బుధవారం జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శితోపాటు తూప్రాన్ డీఎస్పి యాదగిరి రెడ్డిలు రామాయంపేట పోలీస్ స్టేషన్‌లో సాధారణ తనిఖీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా రామాయంపేటలో ఫోన్‌లను పోగొట్టుకున్నవారికి సీఈఐఆర్‌వెబ్ సైట్ ద్వారా ఫిర్యాదు చేసి 6 ఫోన్లను రికవరీ చేయగా, వాటిని ఫోన్ యజమానులకు ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా మొబైల్ పోగొట్టుకున్నట్లయితే వెబ్ సైట్ ద్వారా లాగిన్ అయి, ఫిర్యాదు చేయవచ్చన్నారు. సొంతగా ఫిర్యాదు చేయడానికి అవగాహన లేనివారు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఫోన్లు పోగొట్టుకున్న వారికి ఈ వెబ్‌సైట్ ఎంతగానో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట సీఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సై రంజిత్ కుమార్‌తో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఆర్టిజన్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం



నవతెలంగాణ-కొల్చారం

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అందుకు సీఐటీయూ పూర్తి మద్దతు ఇస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె.నర్సమ్మ అన్నారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా ఆర్టిజన్లు చేస్తున్న సమ్మెలో భాగంగా మెదక్‌లో నిర్వహించే సమ్మెలో పాల్గొనేందుకు వెళ్తున్న కొల్చారం ఆర్టిజన్లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమన్నారు. సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలో చాలీచాలని వేతనాలతో వారిని ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తుందని ఆమె విమర్శించారు. వెంటనే వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి 50శాతం పీఆర్సీని అమలు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా 23 వేల ఆర్టిజన్లను రెగ్యులర్ చేస్తామని గతంలో అసెంబ్లీ సాక్షిగా గవర్నర్ ప్రసంగంలో రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇంతవరకు అమలు కాకపోవడం, సమ్మె చేస్తున్న వారిని భయభ్రాంతులకు గురిచేసి వారిపై ఎస్మా ప్రయోగిస్తామని చెప్పడం అత్యంత దారుణమన్నారు. ఈ విషయమై మండల విద్యుత్ అధికారి మహ్మద్ అలీని వివరణ కోరగా మండలంలో 23 మంది పనిచేస్తున్నారని అందులో 18 మంది సమ్మెలో పాల్గొన్నారని తెలిపారు.

రైతులను ఆదుకుంటాం


దెబ్బతిన్న పంటలు పరిశీలించిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-పాపన్నపేట : ఈదురు గాలులతోపాటు వడగళ్ల వానతో దెబ్బతిన్న వరి పంటలను ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ రమేష్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. పాపన్నపేట మండల పరిధిలోని లక్ష్మి నగర్‌లో అకాల వర్షానికి దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించి బాధిత రైతులను ఓదార్చారు. ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకుంటుందని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి భరోసానిచ్చారు. పంట కోసే సమయానికి అకాల వర్షం వలన పంట నష్టం జరిగిందన్నారు. రైతులు ధైర్యంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం అందర్నీ ఆదుకుంటుందని చెప్పారు, మెదక్ నియోజకవర్గంలో సాయంత్రం వరకు ఎంత నష్టం వచ్చిందని అధికారుల ద్వారా రిపోర్టు తీసుకుని ముఖ్యమంత్రి, మంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. తక్షణ సహాయం కింద ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు పంట నష్ట పరిహారం అందజేస్తారన్నారు. ఆమే వెంట జిల్లా రైతు బందు కమిటీ అధ్యక్షులు సోములు, ఏడుపాయల చైర్మన్ బాల గౌడ్, పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుమ్మరి జగన్, పాపన్న పేట మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, స్థానిక సర్పంచ్ అనురాధా ఏడుకొండలు, నాయకులు మధుసూధన్ రెడ్డి, మనోహర్ రైతులు తదితరులున్నారు.

విద్యార్థులు లబ్ధి పొందడమే తమ లక్ష్యం

కేఆర్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ వంశీధర్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

కంప్యూటర్ నేర్చుకుందామనుకునే నిరుపేద విద్యార్థులకు ఉచితంగా ఎమ్ ఎస్ ఆఫీస్ లో శిక్షణ ఇచ్చి, వారి కల నెరవేర్చడానికి తమ వంతు సహకారం చేస్తున్నామని కేఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ వంశీధర్ రావు అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేదాస్ సొల్యూషన్‌లో సుమారు 200 మంది విద్యార్థులకు నాలుగు బ్యాచుల వారీగా ఎమ్ ఎస్ ఆఫీసులో మే 1 నుంచి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వీరికి ప్రతి శనివారం చేతిరాత నిపుణులు ఎజాస్ అహ్మద్ చేతిరాతలో నైపుణ్యం పెంచడానికి కూడా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కేఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా గతంలో క్రీడాకారులను ప్రోత్సహించడానికి క్రికెట్ కిట్లను, వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చడం కోసం అంబలి, చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరో 10 రోజులలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కుట్టు మిషన్ శిక్షణ కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. అనుభవం గల అధ్యాపకులచే శిక్షణతో పాటు, మంచి ల్యాబ్ సౌకర్యంతో 45 రోజులపాటు శిక్షణ ఇచ్చి, అనంతరం సర్టిఫికెట్లను ఇవ్వనున్నట్లు తెలిపారు తమ ఫౌండేషన్ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. పదవ తరగతి పై చదువుకున్న విద్యార్థులు ఎవరైనా ఈ కంప్యూటర్ శిక్షణలను పొందవచ్చని, బీఎంఆర్ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న వేదాస్ సొల్యూషన్లో సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాలకు 8567812343 నెంబర్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, వేదాస్ సొల్యూషన్ నిర్వాహకులు వెంకట్, కొండా రాజ్ కుమార్, ఏజస్ పటేల్, సురేందర్ గౌడ్, యూసుఫ్, బొంబోతుల శ్రీనివాస్ గౌడ్, మహంకాళి రవి, చిన్న, వెంకట్, కిరణ్, ఈశ్వర్ , వెంకట్, రమేష్, గిరి, శ్రీకాంత్ వర్మ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణాలకు దీటుగా పల్లెలను అభివృద్ధి చేసుకుందాం

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్ ప్రభుత్వానిదే
- నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి
- గోమారం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నర్సాపూర్

పట్టణాలకు దీటుగా పల్లెలన్నీటిని కూడ మరింత అభివృద్ధి చేసుకుందామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని గోమారం గ్రామంలో ఈజీఎస్ నిధులు రూ.30 లక్షలు, ఎస్డీఎఫ్ రూ.20 లక్షలతో చేపట్టిన సీసీ పనులకు సర్పంచ్ లావణ్య మాధవరెడ్డితో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. మిషన్ భగీరథ మంచినీటి ట్యాంక్, గ్రామంలో మీ-సేవ కేంద్రాన్ని కూడ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతితో గ్రామాల రూపురేఖలే మారిపోయాయని అన్నారు. ప్రతి గ్రామంలో దాదాపుగా సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయ్యాయని, మిగిలి ఉన్న వాటిని కూడ త్వరితగతిన పూర్తి చేసుకుందామన్నారు. గ్రామాలలో డంపు యార్డులు, వైకుంఠ దామాలు, పల్లె ప్రకృతి వనాలు, తెలంగాణ క్రీడాప్రాంగణాలు చేపట్టడం జరిగిందన్నారు. పాఠశాలలను మన ఊరు - మన బడి పథకం ద్వారా అభివృద్ధి చేస్తున్నామన్నారు.

ఫ్లెమింగ్ ల్యాబరోటారీస్ సహకారం గొప్పవి

గ్రామాలకు ఎన్నో రకాలుగా సేవలందిస్తున్న నవాబ్ పేట ఫ్లెమింగ్ ల్యాబరోటరీస్ కంపెనీ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఫ్లెమింగ్ కంపెనీ సౌజన్యంతో ఉచితంగా ఏర్పాటు చేసిన వైకుంఠ రథాన్ని బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాలను చేపడుతున్న ఫ్లెమింగ్ కంపెనీ నవాబ్ పేట, లచ్చిరెడ్డి గూడెం, గోమారం, బిజిలిపూర్, సికింద్లాపూర్ గ్రామాల అవసరాల కోసం వైకుంఠ రథం అందించడం పట్ల కంపెనీ యాజమాన్యాన్ని అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంధాలయ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కో ఆప్షన్



మెంబర్ మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ చారి, ఎంపీడీఓ నవీన్ కుమార్, డీఈ కిషన్, బుచ్చిరెడ్డి, సర్పంచులు లావణ్య మాధవరెడ్డి, చంద్రకళ శ్రీశైలం, లక్ష్మీబాల పోచయ్య, పూల అర్జున్, ఎంపీటీసీ నర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ కాముని శ్రీనివాస్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు సుదీర్ రెడ్డి, కాముని బాలకృష్ణ , శ్రీధర్ రెడ్డి, చెరుకుపల్లి నర్సింహారెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా
రైతన్నలు దళారులను నమ్మి మోసపోవొద్దని సూచన



నవతెలంగాణ-నర్సాపూర్

ఎంతో కష్టపడి పంటలు పండించిన రైతన్నలు పంటలను అమ్ముకోవడానికి దళారులను నమ్మి మోసపోకుండ గ్రామాలలోనే ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పంట కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేందాన్ని బుధవారం పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ అన్ని గ్రామాలలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అన్ని రకాలుగా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. అనంతరం ఎమ్మెల్యే మదన్ రెడ్డి చేతుల మీదుగా పెద్దగొట్టిముక్కుల గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ యాసంగి వడ్లను ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆయన అన్నారు. అన్నదాతలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంధాలయ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ చారి, ఎంపీడీఓ నవీన్ కుమార్, గోమారం సర్పంచ్ పెద్దపట్లోరి లావణ్య మాధవరెడ్డి, పెద్దగొట్టిముక్కుల సర్పంచ్ చంద్రకళ శ్రీశైలం యాదవ్, ఎంపీటీసీలు నర్సింహా రెడ్డి, సులోచన ధర్మారెడ్డి, ఉపసర్పంచులు కాముని శ్రీనివాస్, మోకాళ్ల నవీన్, ఆత్మకమిటీ డైరెక్టర్లు నారగాళ్ల రాంచంద్రం గౌడ్, మంగలి ఆంజనేయులు, బ్యాంక్ సీఈఓ మధు యాదవ్, లాలోళ్ల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ





నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి 42 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ సంక్షేమ ఫలాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నార న్నారు. రైతులకు ఉచిత కరెంటు రైతుబంధు రైతు బీమాతో పాటు 57 ఏళ్లు పైపడ్డ వారికి, బీడీ కార్మికులకు రూ.2016 ల పెన్షన్ అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయని పనులను తెలంగాణ రాష్ట్రం చేసి చూపుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మోటార్లకు మీటర్లు బిగిస్తానంటే కేసీఆర్ అడ్డుకొని మోటార్లకు మీటర్లు బిగించేది లేదని రైతుల పక్షాన ఉన్నారన్నారు. రైతులకు వచ్చే కరెంటు బిల్లును కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్రమే చెల్లిస్తుందన్నారు. రైతులకు అండగా ఉంటున్న కేసీఆర్ రాష్ట్రానికి దిక్సూచి అన్నారు. అనంతరం తిప్పనగుళ్ల, రాంపూర్ గ్రామలలో మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని నింపారన్నారు. రాంపూర్ గ్రామంలో వడగళ్ల వానకు నష్ట పోయిన పంటలను పరిశీలించి రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తాసిల్దార్ గంగా ప్రసాద్, వ్యవసాయ అధికారి సతీష్ కుమార్, ఏఈఓ శ్రీలత, కావేరి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ సంపత్, ఎంపీపీ దేశెట్టి సిద్ద రాములు, చల్మెడ ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల మహేష్, కోఆప్షన్ సభ్యులు గౌస్, ప్రముఖ సంఘ సేవకులు తమ్మలి రమేష్, నిజాంపేట ఎంపీటీసీ లాహరీ కృష్టారెడ్డి, వెంకటాపూర్ సర్పంచ్ అనిల్ కుమార్ , తిప్పనగుల్ల సర్పంచి చంద్రవర్ధిని, నందిగామ సర్పంచ్ లద్ద ప్రీతి రాజగోపాల్, నస్కల్ సర్పంచ్ కవిత రాజ్ , ఎంపీటీసీ లద్ద సురేష్ , బాలరెడ్డి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మావురం రాజు, పిఎసిఎస్ డైరెక్టర్ అబ్దుల్, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీ నరసింహులు, రెడ్డి శెట్టి రవీందర్, రంజిత్ గౌడ్ నాయిని లక్ష్మణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నష్ట పరిహారం చెల్లించాలి లేదా హైవేపై ధర్నా



నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి మండలంలోని పలు గ్రామాల రైతులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు రైతులను పరామర్శించారు. మంగళవారం రాత్రి మండల వ్యాప్తంగా కురిసిన వడగండ్ల వర్షం వల్ల పంటను నష్ట పోయిన రైతులను కలిసి వాళ్ళ బాధలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల రైతులు నష్ట పోవాల్సి వస్తుందని, పంటలు కోతలు పెట్టి 15-20 రోజులైనా ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేక పోయారని, సరైన సమయంలో కేంద్రాలు తెరిచివుంటే రైతులకు నష్టం వాటిల్లక పోయేదన్నారు. ఆరబెట్టిన ధాన్యాన్ని టార్పలిన్లు అద్దెకు తెచ్చి కాపాడు కోవల్సి వస్తుందని, అయినా వర్షానికి వడ్లు కొట్టుకు పోతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని, నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, నష్ట పోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని లేని పక్షంలో కాంగ్రెస్ కార్యకర్తలు రైతులతో కలిసి జాతీయ రహదారిపై ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నార్సింగి మండల ఎంఆర్ఓ సత్యనారాయణకు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోవర్ధన్‌తో పాటు ఎంపీటీసీ గొండ స్వామి యాదవ్, మాజీ ఉప సర్పంచ్ కేశవులు, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజయ్ గౌడ్, ఎస్టీ సెల్ నాయకులు శంకర్ నాయక్, సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్ గౌడ్, బ్యాగరి ఎల్లం, ఖుర్షీద్ పాల్గొన్నారు.

సేవాలాల్ విగ్రహప్రతిష్టకు జెడ్పీటీసీ విరాళం

దొంతిలో బాధిత కుటుంబానికి ఆర్థికసాయం
శబాష్ పల్లి యూత్ సభ్యులకు క్రీడా టీ షర్ట్స్ అందజేత



నవతెలంగాణ-నర్సాపూర్

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మహమ్మద్ నగర్ తండాలో నూతనంగా నిర్మించిన శ్రీసేవాలాల్ జగదాంబ ఆలయంలో చేపట్టనున్న ధ్వజయంత్ర, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు జిల్లా పరిషత్ ఆర్థిక, ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త రూ. 25 వేల విరాళాన్ని బుధవారం మహమ్మద్ నగర్ తండా సర్పంచ్ లక్ష్మీ పెంట్యానాయక్, ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అడిగిన వెంటనే కాదనకుండా రూ.25 వేలను అందించిన జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తకు ఆలయ కమిటీ తరుపున మహమ్మద్ నగర్ తండా సర్పంచ్ లక్ష్మీ పెంట్యా నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు పిట్ల సత్యనారాయణ, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణ, నాయికోటి రాజు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

శివ్వంపేట మండలం దొంతి గ్రామంలో ఇటీవలే మరణించిన కాముని దుర్గయ్య కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త బుధవారం మృతుని భార్య కాముని లలితకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. బాధిత కుటుంబానికి మరింత సహకారం తప్పకుండ అందిస్తానని ఆయన అన్నారు.

యూత్ సభ్యులకు క్రీడా టీ షర్ట్స్ అందజేత

మండలంలోని శబాష్ పల్లి యూత్ సభ్యులకు జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త తన స్వంత డబ్బులతో క్రీడా టీ షర్ట్స్ లను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ క్రీడాకారులకు మరిన్ని సౌకర్యలను అందజేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శబాష్ పల్లి సర్పంచ్ రంగపల్లి పార్వతి సత్యం, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పిట్ల సత్యనారాయణ, శ్రీకాంత్ రెడ్డి, పత్రాల త్రినేష్ గౌడ్, సత్యనారాయణ, కృష్ణ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ స్థలాన్ని కాపాడుకుందాం

గ్రామస్తులతో కలిసి పోరాడుతాం
సర్పంచ్ సుప్రజా భాస్కర్



నవతెలంగాణ-టేక్మాల్

మండల కేంద్రంలో గత కొంతకాలంగా భూ వివాదం జరుగుతోంది. గ్రామస్థుల సహకారంతో గ్రామ సర్పంచ్ నాయికోటి సుప్రజ భాస్కర్ పోరాడుతున్నారు. బుధవారం గ్రామస్తులతో కలిసి మార్కెట్ ఆవరణలో నాగులపల్లి వారసులు గ్రామస్తులతో మాట్లాడేందుకు వస్తామని ఆదివారం చెప్పారని, బుధవారం వరకు వారు రాకపోవడంతో ఆ స్థలం గ్రామానిదేనంటూ సర్పంచ్ తెలిపారు. వాస్తవంలోకి పోతే కీ శే. నాగులపల్లి నర్సింహ గౌడ్ అలియాస్ (జీ.నర్సింలు) సాయిబాబా గౌడ్‌లు 1995లో వారి అవసరాల కోసం టేక్మాల్ సరస్వతి శిశు మందిరంకు రూ.52 వేలకు అమ్మగా వారు రిజిస్ట్రేషన్ చేసుకోలేదు. కనుక తరువాత గ్రామస్తులు అందరూ కలిసి గ్రామ అవసరాలకు కోసం శిశుమందిరంకు రిజిస్ట్రేషన్ కలేదు కనుక శిశుమందిర్ యాజమాన్యం నాగులపల్లి నర్సింహా గౌడ్ సాయిబాబా గౌడ్‌తో కలిసి 1998లో రూ.90 వేలకు గ్రామ పంచాయతీకి విక్రయించారు. అప్పటి నుంచి అక్కడ గతంలో పశువుల సంత నిర్వహించారు. ఆ స్థలంలోనే పశువుల దవాఖానాకు, వాటర్ ట్యాంక్, ట్రాన్స్ఫార్మర్స్, పశువులు ఎక్కడానికి రెండు దిమ్మెలు ప్రభుత్వ డబ్బులతో నిర్మాణం చేసినారు. అప్పటి నుంచి సుమారు 25 సంవత్సరాల నుంచి ఇప్పటి వరకు వరకు గ్రామ పంచాయతీ ఆధీనంలోనే ఉన్నది. ప్రస్తుతం సాయిబాబా కుమారులు ఆ స్థలం తమదంటూ జోగిపేట కోర్టులో కేసు వేశారు. పూర్తి సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించగా, స్టే పిటిషన్‌ను కోర్టు కొట్టివేసిందని సర్పంచ్ సుప్రజ భాస్కర్ తెలిపారు. అనంతరం 2019 సంవత్సరంలో జిల్లా కోర్టు మెదక్‌లో స్టే కొసం కోర్టుల్లో పిటిషన్ వేసినారు. మళ్ళీ గ్రామ పంచాయతీ వద్ద ఉన్న ఆధారాలను సర్పంచ్ నాయికోటి సుప్రజ భాస్కర్‌లు కోర్టుకు సమర్పించగా, పిటిషన్లను కోర్టులు డిస్మిస్ చేశాయని తెలిపారు. అభూమి కోసం వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని సర్పంచ్ తేల్చి చెప్పారు. గ్రామ ప్రజల ఉమ్మడి ఆస్తి కోసం గ్రామస్తుల సహకారంతో ఆమరణ దీక్షకు దిగడానికి కూడా వెనుకాడమన్నారు. ఈ పోరాటం ఒక వ్యక్తిం కోసం కాదని, ఊరందరి కోసమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు భిక్షుల వీరప్ప. కమ్మరిసిద్దయ్య, నిమ్మరమేష్, యలుపేట అంజయ్య, మెరుగు రాములు బొట్టిలిసుధాకర్, దుర్గారెడ్డి, కేశవులు బొటలసత్యం, రాము, రాజు, శోభన్, శంకరయ్య, సత్యనారాయణ, రాజు ప్రభాకం, భూమయ్య అమృతి, సంజీవులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అకాల వర్షానికి పంటలు నష్టం

వ్యవసాయ అధికారి సతీష్



నవతెలంగాణ-నిజాంపేట

మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు మండలంలో 575 ఎకరాల వరి పంటకు నష్టం వాటిల్లిందని వ్యవసాయ అధికారి సతీష్ తెలిపారు. మండలంలోని నస్కల్, రాంపూర్, నందగోకుల్, నాగరం, చల్మెడ నందిగామ, నిజాంపేట్, బచురాజ్‌పల్లి, నార్లాపూర్, చౌకత్పల్లి గ్రామాలలో దాదాపు 450 మంది రైతులకు చెందిన 575 ఎకరాల వరి పంటకు నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. అదేవిధంగా 11 మంది రైతులకు చెందిన 39 ఎకరాల మామిడి పంటకు కూడా నష్టం వాటిల్లిందని, ప్రాథమిక నివేదిక రూపొందించి జిల్లా అధికారులకు పంపామని మండల వ్యవసాయ అధికారి సతీష్ తెలిపారు

నవతెలంగాణ 4
సిద్దిపేట
గురువారం 27 ఏప్రిల్ 2023



తడిసిన ధాన్యం

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



అకాల వర్షంతో హుస్నాబాద్ మండలంలో కోత దశలో ఉన్న వరి పంట పొలాలలో వరి ధాన్యం రాలి తీవ్ర నష్టం కలిగించింది. అకాల వర్షంతో మహమ్మదపూర్, మడద, ఉమ్మాపూర్, జిల్లాల గడ్డ, మీర్జాపూర్, పందిళ్ళ, తోటపల్లి , గాంధీనగర్, హుస్నాబాద్ పట్టణ శివారులో 150 ఎకరాలలో వరి పంట నష్టం వాటిల్లింది. మంగళవారం రాత్రి పడిన అకాల వర్షానికి రైతులు కోసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసి ముద్దయింది. వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆరబోసిన వరి ధాన్యం పూర్తిగా దెబ్బతింది. ధాన్యాన్ని ఆరబెట్టేందుకు రైతులు అనేక తిప్పలు పడుతున్నారు. తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, వరి పంట పూర్తిగా దెబ్బతిన్న రైతులను ప్రభుత్వ ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఆగమైన అన్నదాతను ఆదుకోవాలి

కాంగ్రెస్ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్య వర్మ

నవ తెలంగాణ - సిద్దిపేట



వదలకుండా కురుస్తున్న అకాల వర్షాలు రైతులను ఆగమాగం చేస్తున్నాయని, కురిసిన వర్షానికి ఐదు లక్షల ఎకరాల్లలో పంట నష్టం వాటిల్లందని, ఆగమైన అన్నదాతను ఆదుకోవాలని కాంగ్రెస్ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్య వర్మ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వరుసగా మూడో రోజుల పాటు కురిసిన వర్షం అన్నదాతను కోలుకోలేని విధంగా దెబ్బతీసిందని, ఆగమైన అన్నదాతను ఆదుకోవాలన్నారు. రోడ్లపై కల్లాలలో ఆరబోసిన ధాన్యం వర్షానికి కొట్టుకపోయిందని, కోతకు సిద్ధంగా ఉన్న వరి కుంకుల నుంచి ధాన్యం నేల రాలిందని, ఈదురుగాలులకు పలుచోట్ల చెట్టు కొమ్మలు విరిగిపడ్డాయని, కరెంటు స్తంభాలు నేలకు ఒరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం పండించిన పంట తన కళ్ళ ముందే నీటితో తడవడం తో రైతు కన్నీటి పర్యంతం అవుతున్నాడని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కోతకు వచ్చిన వరి పంట నేల పాలవడం తో రైతులు ఆందోళన చెందుతున్నారని, అనేక చోట కల్లాలలో ఆరబోసిన మొక్కజొన్న తడిసిపోయిందని, ఆరబెట్టిన మిర్చి, కోతకు వచ్చిన పంట అకాల వర్షంతో పాడైందని అన్నారు. కోత దశలో ఉన్న వరి పంట కు తీవ్ర నష్టం జరిగిందని, తక్షణమే రైతాంగానికి ఆర్థిక సహాయం అందజేసి ఆదుకోవలసిన తక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు.

ఘనంగా బీరప్ప కామరాతి కల్యాణోత్సవం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో కురుమల ఆధ్వర్యంలో బీరప్ప కామారాతి కళ్యాణ మహోత్సవానికి హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి బుధవారం హాజరయ్యారు. డప్పు వాయిద్యాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సన్మానం చేసి అనంతరం మాట్లాడుతూ వారం రోజుల పర్వదినాల్లో భాగంగా అంగరంగ వైభవంగా నిర్వహించి బీరప్పకు మహిళలు పెద్ద ఎత్తున బోనాలు చేశారని అన్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఈ పండుగను జరుపుకుంటామని కానీ కొన్ని కారణాల వల్ల 25 సంత్సరాల తరువాత జరుపుతున్నామని, ఈ సంవత్సరం పెద్ద పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, డైరెక్టర్లు బుర్ర ప్రభాకర్, బండి కుమార్, అక్కన్నపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాము, టౌన్ ప్రెసిడెంట్ విద్యాసాగర్, హుస్నాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బంక చందు, కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గిడి అయిలయ్య, గంభీరపు బీరయ్య, నకిర్తి కరుణాకర్, గౌడ రమేష్, రవి, వేణు, బాబన్న, సున్నపు రాజయ్య, బీరయ్య కురుమ, వల్లపు పర్శి తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన



నవతెలంగాణ-తొగుట

పంట చేతికి వొచ్చే సమయంలో వడగండ్లతో పంటలు దెబ్బతిన్నాయని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సొసైటీ చైర్మన్ కె హరికృష్ణా రెడ్డి, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, రైతుబంధు అధ్యక్షుడు బోధనం కనకయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని ఎల్లారెడ్డి పేట, పెద్దమసాన్ పల్లి, బండారు పల్లి, ఘనపుర్, గుడికందుల,వర్దరాజ్ పల్లి, గోవర్ధనగిరి గ్రామాల్లో వడగండ్లతో నష్టపోయిన వరి, మొక్కజొన్న, కూరగాయ తోటలు, మామిడి తోటలకు పరిశీలించారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పంట నష్టాన్ని అంచనా వేయాలని వ్యవసాయ ధికారులను ఆదేశించడంతో వారితో కలిసి పంటలను పరిశీలించామన్నారు. తహసీల్దార్ మహమ్మద్ జహీర్,మండల వ్యవసా య ఆధికారి మోహన్, సర్పంచ్ ల ఫోరం మండల సిరినేని గోవర్ధన్ రెడ్డి,సర్పంచ్లు తోయేటి ఎల్లం, మెట్టు వరలక్ష్మి స్వామి, కుంభం శారదా రఘోత్తమ్ రెడ్డి,ఉప సర్పంచ్లు రాజిరెడ్డి,రమేష్,నాయకులు బోయిని శ్రీనివాస్, రాజయ్యఆత్మ, మార్కెట్ కమి టీ డైరెక్టర్లు సతీష్, కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

శ్రీకాంత్‌కు జంతు శాస్త్రంలో ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట మండలం రావు రుకుల గ్రామానికి చెందిన బండి శ్రీకాంత్ ఉస్మానియా యూనివర్సిటీలో జంతు శాస్త్రంలో పరిశోధన పూర్తి చేసినందుకు బుధవారం డాక్టరేట్ ప్రకటించింది. స్టడీస్ ఆన్ హైడ్రోబయాలజీ అండ్ ఫిష్ ఫనా ఇన్ సిద్దిపేట డిస్ట్రిక్ట్ అనే అంశంపై పరిశోధన చేశాడు. చేపల పెరుగుదలపై ఫిజికో కెమికో పారామీటర్స్ ప్రభావం, జూ ప్లాంక్టన్ ప్రభావం ఎలా ఉంటుంది అనే అంశాలపై క్షుణ్ణంగా పరిశోధన చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ జంతు శాస్త్ర విభాగధిపతి ప్రొఫెసర్ మాధవి ఆధ్వర్యంలో పి హెచ్ డి పూర్తి చేశాడు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తన పరిశోధనకు సహకరించిన ప్రొఫెసర్లందరికి కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీకి ఐలేని శ్రీనివాస రెడ్డి రాజీనామా



నవతెలంగాణ-బెజ్జంకి

కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వం, కిసాన్ సెల్ మండలాధ్యక్షుడి పదవికి రాజీనామా చేసినట్టు మండల కేంద్రానికి చెందిన ఐలేని శ్రీనివాస రెడ్డి బుధవారం తెలిపారు. తన రాజీనామా పత్రాన్ని జిల్లాధ్యక్షుడు తూకంట నర్సారెడ్డికి అందజేసినట్టు శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఎన్నో ఎండ్లుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషి చేసిన శ్రీనివాసరెడ్డి ఆకస్మాత్తుగా రాజీనామా చేయడం మండలంలో చర్చనీయాంశంగా మారింది.

తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి











నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

అకాల వర్షాల వల్ల పంట నష్టం పోయిన రైతులను ఆదుకోవటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి ఆరోపించారు. బుధవారం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ లో తడిచిన ధాన్యాన్ని, వర్షానికి పాడైన వడ్లు, మామిడి, సన్ ఫ్లవర్, మొక్క జొన్న పంటలను పరిశీలించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు బార్ దాన్ లు సరైన సమయంలో ఇవ్వక పోవడంతో వడ్లు తడిసిపోయాయన్నరు. సరైన సమయంలో పంటల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం లో ప్రభుత్వం అలసత్వం చేసిందన్నారు. ధాన్యం కొనుగోలు విషయం లో జాప్యం చేయకుండా, ప్రభుత్వం వెంటనే మిల్లర్లకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. పంట నష్టపోయిన రైతుల తో పాటు మార్కెట్ యార్డుల్లో, కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షం తో వేల టన్నుల ధాన్యం నీళ్ళ పాలయిందని, పంట నష్టం జరిగిన రైతులకు సైతం ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలి శెట్టి శివయ్య, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, అక్కన్న పేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగ పల్లి అయిలయ్య, హుస్నాబాద్ కౌన్సిలర్లు వల్లపు రాజు, భూక్యా సరోజన, మ్యాదర బోయిన శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్లు కల్ల పల్లి వెంకట స్వామి, ముకుంద రెడ్డి, బండి కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు భిక్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి, బూర్గు కిష్ట స్వామి, యాదవ రెడ్డి, సంగ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు చెన్న వేని విద్యా సాగర్, బందల హరీష్, పాండ్రాల దామోదర్, మ్యదర బోయిన శ్రీకాంత్, ముడికే ప్రశాంత్, సంపత్, పీర్ల లింగ మూర్తి, మారుపాక గణేష్, నగేష్, జవహర్ నాయక్, ఇజ్జగిరి అనిల్, బూరుగు సతీష్ తదితరులున్నారు.

నవతెలంగాణ-మద్దూరు : దూల్మిట్ట మండలంలో ఇటీవల కురిసిన వడగండ్ల వర్షంతో వరి పంట, మామిడి పూర్తిగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఎకరానికి నష్టపరిహారం రూ.50 వేలు ఇవ్వాలని మహాజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కో కన్వీనర్,చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ కన్వీనర్ గద్దల మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయానికి ప్రకృతి సృష్టించిన విధ్వంసం కారణంగా రైతు కష్టం నేలపాలుకావడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని తెలిపారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో, కాంగ్రెస్ నాయకులు పర్ది కనకరాములు, కోల సాయిలు, బీజేపీ నాయకులు కోలా పార్వారములు, మాజీ సర్పంచ్ పంగ పార్వారములు యూత్ నాయకులు పూర్ణచంద్ర గౌడ్, గెంటే సుమన్, సుద్దాల బాబు, మన్నె రాజేందర్, ఎస్ రాజయ్య నచకోని రంజిత్, సాయి, చిలక రాజయ్య, మల్గా కనక్య రచ్చ శ్రీనివాస్, శ్రీను, సతీష్, తుమ్మ వెంకట్, రాజు. తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ మిరు దొడ్డి : రాష్ట్ర ప్రభుత్వం రైతు చనిపోయిన తర్వాత బీమా ఇస్తుందో ఇవ్వడం లేదో పక్కన పెడితే విపత్కర పరిస్థితుల్లో అన్నదాతను ఆదుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. రైతుకు కొండంత అండగా ఉంటామని చెప్పే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంటలపై తీసుకున్న రుణాలను మాఫీ చేయడంతో పాటు పంట నష్టపోయిన రైతులకు తక్షణ సాయం అందించాలని డిమాండ్ చేశారు. మిరుదొడ్డి మండలం కొండాపూర్, అందే, మిరుదొడ్డి గ్రామాల్లో గత రాత్రి కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన వరి పంటలను ఎమ్మెల్యే రఘునందన్ రావు పరిశీలించారు. 33 శాతం పైన నష్టపోయిన పంటకు ప్రభుత్వం 100 శాతం పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన ప్రతి రైతు వివరాలను వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి సేకరించాలని ఆదేశించారు. ఎకరాకు రూ.20 వేల చొప్పున నష్ట పరిహారం ప్రభుత్వం అందించాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు దేవరాజు, మల్లేశం, సుభాష్ రెడ్డి, సంతోష్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం కాకుండా యుద్ధ ప్రాతిపదికన సర్వే చేసి రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘు నందన్‌రావు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని గుడికందుల, గోవర్ధన గిరి,వర్ధరజ్ పల్లి గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించారు. మంగళ వారం రాత్రి కురిసిన వడగళ్ల వర్షంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. దెబ్బతిన్న పంటలను అంచనా వేయలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు అధైర్య పడవద్దని, అకాల వర్షాలతో నష్ట పోయిన రైతుల కు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరా రు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా మాజీ అధ్య క్షుడు విబిషన్ రెడ్డి, నంట స్వామి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గుల్ల రాజు, బిమారి నర్సింలు, గడ్డం యాద గిరి, రేశం ప్రభాకర్, గోపాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఉప్పరి రాజు, నంట దుర్గారెడ్డి, సుధాకర్ రెడ్డి, వేణు, కర్ణా కర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి : అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారమందించాలని బీజేపీ మండల శ్రేణులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. బుధవారం మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఆకాల వర్షానికి నెలకొరిగిన మొక్కజొన్న, నెలరాలిన మామిడి కాయలను బీజేపీ శక్తి కేంద్రం ఇంచార్జీ బోనగిరి మహేశ్ అద్వర్యంలో మండల బీజేపీ శ్రేణులు సందర్శించి పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తే రైతులకు చేదోడువాదోడుగా నిలిచేదని అన్నారు. ఇప్పటికైనా పంటలు నష్టపోయిన రైతులకు పరిహారమందించాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. మండల బీజేపీ శ్రేణులు,రైతులు ముక్కీస లక్ష్మారెడ్డి,కరివేద ముత్యం రెడ్డి పాల్గొన్నారు.

5.96 వేల ఎకరాల వరి పంట నష్టం

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాలలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న వడగండ్ల వర్షానికి 5.96 వేల ఎకరాలలో వరి పంట నష్టం జరిగినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి.అఫ్రోజ్ బుధవారం తెలిపారు. గ్రామాల వారిగా చేర్యాల పట్టణ కేంద్రంతోపాటు నాగపురి, దానం పల్లి, కడవేరుగు, ముస్త్యాల, దొమ్మాట, వేచరేణి, ఆకునూరు, తాడూరు, చిట్యాల గ్రామాలకు చెందిన 2 వేల 451 మంది రైతులకు సంబంధించిన 5.96 ఎకరాలలో పంట నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు

పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

నవతెలంగాణ-నంగునూరు





అకాల వర్షాలు, వడగండ్లతో పంట నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఓదార్చారు. నంగునూరు మండలంలోని ఖానాపూర్,నాగ రాజ్ పల్లి,మైసంపల్లి, ఖాతా తదితర గ్రామాల్లో నష్టపోయిన వరి పంటను, వ్యవసాయ అధికారులతో కలిసి మామిడి తోటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, రాష్ట్ర ఆయిల్ ఫామ్ సొసైటీ రైతు ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, సొసైటీ చైర్మన్లు ఎల్లంకి మహిపాల్ రెడ్డి, కోల రమేష్ గౌడ్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, మండల వ్యవసాయ అధికారి గీత, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్ : వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతులు ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాస్ శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ మండలం అహ్మదీపూర్ సింగాటం, శేరిపల్లి దిలాల్పూర్ గ్రామాల్లో రెండు రోజులుగా కురుస్తున్న వడగళ్ల వర్షానికి ప్రకృతి వైపరీత్యం దృష్ట్యా వర్షంతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేతికొచ్చిన పంట కండ్ల ముందే వడగండ్ల వానకు నష్టపోవడం దూరదృష్టకరం అన్నారు. రైతులు అధైర్య పడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, ఏడిఏ బాబు నాయక్, ఏవో నాగరాజు, ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి,వెంకట్ నర్సింహారెడ్డి, దయాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రమేష్ గౌడ్ , చాడ శ్రీనివాస్ రెడ్డి, అహ్మద్, నిజామోద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ కనకయ్య, బుచ్చిరెడ్డి, ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.

అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ-కోహెడ

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలంటూ కాంగ్రెస్ పార్టీ మండల యువత నాయకులు బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సురేందర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దూలం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఆత్మీయ సమ్మేళనాలతో రైతులను పట్టించుకోవడం లేదని మండిపట్టారు. అలాగే మామిడి, మొక్కజోన్న, వరి పంట నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని అలాగే హమాలీ ఖర్చులను సైతం ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బైరి సుధాకర్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాచూరి శ్రీనివాస్, సీసీ పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పిడిశెట్టి సాయి, నాయకులు ఎల్లబోయిన శ్రీకాంత్, మాంకాలి రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు ఏళ్లబోయిన చెందు, రాచూరి రంజిత్, నీరటి రజనీకాంత్, ఎల్లబోయిన అభి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని గోవర్ధనగిరి, నందారం, రామవరం, కేశనాయక్ తండా గ్రామాలతో పాటు పలు గ్రామాలలో బుదవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జెడ్పీటీసీ భూక్యా మంగా శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన రజినిలు ప్రారంభించారు. ఇటీవల భారీగా కురిసిన అకాల వర్షానికి రామవరం గ్రామంలో ధాన్య కొనుగోలు కేంద్రంలో నీరు నిండి, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రైతులను ప్రజా ప్రతినిధులు కలిశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సంజీవ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు, గ్రామ సర్పంచ్లు లింగాల ఎల్లయ్య, వనపర్తి స్వప్న నరేష్, ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్, ఆర్ఐ రాజు, మాజీ జెడ్పిటిసి బీలునాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లింగాల సాయన్నలతో పాటు అధికారులు, పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ -కొండపాక



కొండపాక మండలం వెలికట్ట, విశ్వనాథ్ పల్లి రవీంద్ర నగర్ గ్రామాలలో కురిసిన వడగండ్ల వర్షానికి మొక్కజొన్న, వరి, మామిడి తోట రైతులు భారీగా నష్టపోవడం జరిగినది. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు బోడగం సురేందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి ఏవోతో కలిసి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం రైతు సంఘం నాయకులు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ అకాల వర్షానికి రైతులు నష్టపోయారని రైతుల పంట నష్టంను వరికి ఎకరాకు రూ. వేలు, మొక్కజొన్నకు ఎకరాకు రూ.30 వేలు, పళ్ళ తోటలకు కూడా అంచనా వేసి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కే కనకయ్య, చిలుక కిష్టయ్య, కనకరాజు సంజీవరెడ్డి, ఎల్లారెడ్డి, ఉస్మాన్, పెరుగు చంద్రం, భర్మ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి

నవతెలంగాణ-చేర్యాల



సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని ఎంపీపీ పుల్లంపల్లి కరుణాకర్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని వీరన్నపేట, తాడూరు, చిట్యాల,దానం పల్లి, దొమ్మాట, గుర్జకుంట గ్రామాల్లో వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను బుధవారం ఆయన సందర్శించి, పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.కె. ఆరిఫా,రైతు మండల కోఆర్డినేటర్ తాడెం రంజిత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బాలరాజు, టిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు రాజశేఖర్, ఎంపీటీసీ లు వినోద, ఎలికట్టె శివశంకర్ గౌడ్, మిట్టపల్లి సులోచన, సర్పంచులు కొండపాక బిక్షపతి, గాలిపల్లి సుభాషిని, జిల్లా నాయకులు తాడం కృష్ణమూర్తి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-రాయపోల్



మూడు సంవత్సరాల క్రితం గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్‌లో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ రాయపోల్ మండల కేంద్రానికి చెందిన కుమ్మరి ఎలక్షన్ (30) మృతి మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండల కేంద్రానికి చెందిన కుమ్మరి ఎలక్షన్ (38) దినపత్రిక ఏజెంటుతో పాటు తనకున్న కొద్దిపాటి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేవాడు. మూడు సంవత్సరాల క్రితం గజ్వేల్‌లో పేపర్ సర్క్యులేషన్ చేస్తుండగా ప్రజ్ఞాపూర్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనగా తీవ్ర గాయాల పాలయ్యాడు. కొద్ది రోజులు అపస్మారక స్థితిలోనే ఉన్నాడు. అప్పటి. నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అనారోగ్యంతోనే బాధపడుతున్నాడు. ఇటీవల తీవ్ర అనారోగ్యంకు గురికాగ చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఉస్మానియా తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. మృతుడు ఎలక్షన్‌కు భార్య బాలలక్ష్మి ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. మృతుడి భార్య బాల్ లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు. ఇదిలా ఉండగా ఎలక్షన్ గత 20 సంవత్సరాల నుంచి వివిధ దినపత్రికలలో సర్క్యులేషన్ ఏజెంట్‌గా పనిచేస్తూ రాయపోల్ గజ్వేల్ ప్రాంతాలలో చాలామందికి సుపరిచితుడు. అందరితో కలుపుగోలుగా ఉంటూ ఆప్యాయతతో అందరితో కలిసి ఉండేవాడు. అలాంటి ఎలక్షన్ మృతితో రాయపోల్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు అతనితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ కంటతడి పెట్టుకున్నారు. అతని భార్య ఇద్దరు చిన్నపిల్లలు దిక్కులేని వారయ్యారని బోరున విలపించారు.

పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-చేర్యాల



మండలంలో ఇటీవల కురిసిన వడగండ్ల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం వెంటనే చెల్లించి ఆదుకోవాలని సీపీఐ(ఎం) చేర్యాల మండల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలో తహసీల్దార్ ఎస్.కె.ఆరిఫాకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వెంకట మావో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో వడగండ్ల వర్షానికి వరి పంట, కూరగాయ పంటలు, మామిడి తోటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని రైతులు తట్టుకోలేని పరిస్థితిలో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.వెంటనే నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.40 వేల చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించి నష్టపోయిన రైతుల పంట రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను అందించాలని డిమాండ్ చేశారు. అలాగే నష్టపోయిన కౌలు రైతులను గుర్తించి వారికి నేరుగా ప్రభుత్వ సహాయం అందించాలని కోరారు. నష్టపోయిన రైతుల పేర్లు, విస్తీర్ణము, వివరాల లీస్ట్ ను ప్రతి గ్రామపంచాయతీలో అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, ఎండి. కరీం, బండ కింది అరుణ్ కుమార్, రాళ్ల బండి భాస్కర్, స్వర్గం శ్రీకాంత్, గర్ల పల్లి చంద్రం, మేర్గొజు ప్రవీణ్, బోడిగం నర్సిరెడ్డి, బాపురెడ్డి, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం

- రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి

నవతెలంగాణ -గజ్వేల్



దేశ అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యమవుతుందని రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ లో మినీ సీఎం క్యాంప్ ఆఫీసులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీరుతో దేశం అధోగది అవుతుందని మంచి మార్గంలో నడవాలంటే దేశానికి కేసీఆర్ సేవలు అవసరమని ఆయన అన్నారు. దేశ ప్రజలు కేసీఆర్ను కోరుకుంటున్నారని ఆయన చెప్పారు. బి ఆర్ ఎస్ పార్టీ పెట్టడంతో ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి తో పాటు గజ్వేల్ అభివృద్ధి మరింత జరగాలంటే 2023 ఎన్నికల్లో మూడవసారి ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నుండి పోటీ చేయాలని ఆయన అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో తాను ఎన్నో పదవులు పొందినట్లు తనకు ఎలాంటి పదవులపై ఆశ లేదని ఆయన చెప్పారు. మండల సమితి, జడ్పిటిసి, తొమ్మిది సంవత్సరాలు జిల్లా సహకార బ్యాంకు చైర్మన్గా ఉమ్మడి జిల్లాకు పనిచేసినట్లు ఆయన చెప్పారు. 70 సంవత్సరాల కాంగ్రెస్, టీడీపీ పరిపాలనలో గజ్వేల్ అభివృద్ధి అంతగా జరగలేదని కేవలం ఏడు సంవత్సరాల లోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఉండటంవల్ల దేశంలోనే గజ్వేల్ నియోజకవర్గంకు గుర్తింపు వచ్చిందని అందుకే వివిధ దేశాలు ,రాష్ట్రాల నుండి గజ్వేల్ అభివృద్ధిని చూసేందుకు వస్తున్నారని ఆయన అన్నారు. ఎమ్మెల్యేల పదవుల కోసం చాలామందికి కోరికలు ఉండవచ్చని మాతో అభివృద్ధి సాధ్యం కాదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఉంటేనే గజ్వేల్ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన చెప్పారు. కెసిఆర్ పోటీ చేస్తే కాంగ్రెస్ పార్టీకి గజ్వేల్ లో డిపాజిట్ కూడా రాదని రెండు లక్షల పైగా ఓట్లు కేసీఆర్ కు వస్తాయని ఆయన జోష్యం చెప్పారు. అభివృద్ధి కేసీఆర్ తో సాధ్యమైతుందన్నారు.

అంగన్వాడీలో సామూహిక శ్రీమంతాలు

నవతెలంగాణ వర్గల్



మండలంలోని జబ్బాపూర్ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన తదితర కార్యక్రమాలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ శిశువుల ఆరోగ్య రక్షణ ప్రధాన లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు . ముఖ్యంగా పుట్టిన శిశువుకు వెంటనే ముర్రుపాలు పట్టించాలని, తద్వారా శిశువులో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని స్పష్టం చేశారు. మహిళలు శిశువుకు ముర్రుపాలు పట్టించకుండా తేనె, గ్లూకోజ్ నీరు లాంటివి పట్టిస్తున్నారని, దీంతో శిశువు బలంగా ఉండరని తెలిపారు. పాలు పట్టించిన అనంతరం శిశువును ఎక్కువగా కదిలిస్తే వాంతి అయ్యే అవకాశం ఉందని, సహజ చర్యగా భావిస్తూ ఆందోళన చెందొద్దన్నారు. శిశువు ఆరుసార్లు పైగా మూత్ర విసర్జన చేస్తే సంతృప్తికరమైన పెరుగుదల ఉన్నట్లుగా భావించాలని చెప్పారు. శిశువు ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో ఇబ్బందులు కలగకుండా ముర్రుపాలను తాగించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని, ఇది ప్రకృతి ప్రసాదించిన అత్యుత్తమ పౌష్టికాహారమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల నర్సమ్మ, ఉపసర్పంచ్ లింగ కనకరాజు, యాదగిరి, రామచంద్ర గౌడ్, పంచాయతీ కార్యదర్శి కల్పన, అంగన్వాడి కార్యకర్త స్వరూప తదితరులు పాల్గొన్నారు .

పాడి రైతుల సంక్షేమం కోసం కృషి


నవతెలంగాణ-మర్కుక్



పాడి రైతుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పనిచేస్తుందని కరీంనగర్ డెయిరీ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పాడి రైతు లింగని మరియమ్మ-చంద్రయ్య కూతురు రాణి వివహనికి పుస్తే మట్టెలను కరీంనగర్ డెయిరీ ప్రతినిధులు గ్రామ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్,ఉపసర్పంచ్ కె.కొండల్ రెడ్డితో కలసి అందజేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ డెయిరీ మేనేజర్ కొమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ సిర కర్ణాకర్ రెడ్డి, సూపర్ మేజర్ ఎం.మల్లారెడ్డి, అంగడి కిష్టాపూర్ కరీంనగర్ డెయిరీ అధ్యక్షులు కాసుల శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, పాడి రైతులు గోవర్ధన్ రెడ్డి, బాల్ రెడ్డి, తత్తరి జగన్,కర్ణాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,కిష్టయ్య, తదితరులున్నారు.

తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-నంగునూరు



తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నంగునూరు మండలం లోని సిద్దన్నపేట మార్కెట్ యార్డ్ లో అకాల వర్షం, వడగళ్ల వానతో నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ. 25 వేలు ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు.నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పంట పొలాల్లో అకాల వర్షం,వడగళ్ల వానతో నష్టపోయిన పంటలను బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు.రైతులతో మాట్లాడి నష్టం జరిగిన తీరును తెలుసుకున్నారు.ప్రకృతి విపత్తు వల్ల అనేకమంది రైతన్నలు పంట నష్టంతో ఆవేదన చెందుతున్నారని,వందల ఎకరాల్లో పంటలు నెలకొరిగాయని ఇది చాల బాధాకరమన్నారు. రైతులకు అవగాహన కల్పించి ప్రతి పంటకు బీమా చేసుకునే విధంగా ప్రభుత్వం ప్రోత్సహించి ఆదుకోవాలన్నారు.ఇకనైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో, మార్కెట్ యార్డ్ లో లైట్లు, జల్లి మిషన్లు, టార్పాలిన్ పరదాలు సమకూర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బెదురు కుమారస్వామి, అసెంబ్లీ కన్వీనర్ జలిగామ ఉపేందర్ రావు, నాయకులు వల్లపురెడ్డి రజినికర్ రెడ్డి,చౌడుచెర్ల వెంకటరెడ్డి, పరకాల తిరుపతి రెడ్డి, పరమేశ్వరరెడ్డి, బొల్లు సంపతి, శేఖర్,రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రేపు సంగారెడ్డిలో జాబ్‌మేళా

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా ఉపాధిశాఖ ఆధ్వర్యంలో రేపు(శుక్రవారం) జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు జిల్లా ఉపాధి అధికారి వందన బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సుస్థిర ఇన్ ఫ్రా ప్రాజెక్ట్స్ కంపెనీలో (50)ఉద్యోగాల భర్తీకి రేపు ఉదయం 11 గంటల నుండి 2 గంటల వరకు సంగారెడ్డి బైపాస్ రోడ్డులో గల పాత వెలుగు ఆఫీస్‌లోని జిల్లా ఉపాధి కార్యాలయ ప్రాంగణంలో జాబ్‌మేళా ఉంటుందన్నారు. అభ్యర్థుల వయస్సు 18 నుండి 28 ఏండ్ల లోపు ఉండాలన్నారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ విద్యార్హతలు గల అభ్యర్థులు అర్హులన్నారు. ఎంపికైన వారికి రూ.15,000 నుంచి రూ.18,000 వేల వరకు వేతనం ఉంటుందన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులునిర్ణీత సమయంలోగా తమ విద్యార్హతల ధ్రువపత్రాలు, ఎస్ఎస్‌సి మెమో, ఆధార్ కార్డ్, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులతో నేరుగా జాబ్‌మేళాకు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 08455-271010లో సంప్రదించవచ్చని తెలిపారు.

అకాల వర్షం.. అన్నదాత ఆగమాగం



నవతెలంగాణ-కోహిర్

అకాల వర్షాలు అన్నదాత ఆగమాగం చేస్తున్నాయి. పంటలన్నీ చేతికొచ్చే సమయంలో అకస్మాత్తు వర్షాలు పడి.. చేన్లన్నీ దెబ్బతింటున్నాయి. మండల పరిధిలోని బిలాల్పూర్ పైడిగు మ్మల్ గ్రామాల్లో అకాల వర్షంతో బొప్పాయి, మామిడి రైతులుకు తీవ్ర నష్టం వాటిల్లింది. మహేందర్ రెడ్డి అనే రైతు రెండు ఎకరాల్లో రెండు లక్షల 50 వేల వరకు పెట్టుబడి పెట్టి బొప్పాయి సాగు చేశాడు. అయితే ఆ పంట ఇప్పుడు కోసి దశలో ఉండగా.. అకాల వర్షాలు పడడంతో పూర్తిగా దెబ్బతిన్నది. సుమారు నాలుగు లక్షల వరకు పంట నష్టం వాటిల్లిందని సదరు రైతు వాపోతున్నాడు. అంతేకాకుండా మామిడి కాయలు నేలరాలి విపరీతమైన నష్టం వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి



నవతెలంగాణ-దౌల్తాబాద్

నియోజకవర్గంలో ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం సరికాదని.. వెంటనే వడ్ల కొనుగోలు కేంద్రాలని ప్రారంభించాలని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవలే కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని బుధవారం ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులపై కూడా కేసీఆర్ ప్రభుత్వం వివక్షత చూపుతున్నదని మండిపడ్డారు. సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి.. దుబ్బాక నియోజకవర్గం లో ఏర్పాటు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దుబ్బాక నియోజకవర్గ రైతులు రైతులు కారా అని.. రైతుల గోస హరీశ్‌రావుకు వినబడడం లేదా అని మండిపడ్డారు. మూడు రోజుల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పోరాటం చేస్తామన్నారు. అకాల వర్షానికి తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలన్నారు. ప్రభుత్వం అందించే పరిహారం కౌలు రైతులకు అదేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వారితోపాటు మాజీ ఎంపీటీసీ మద్దెల స్వామి, భద్రయ్య, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కంటి సమస్యతో ఏ ఒక్కరూ బాధపడొద్దు

నవతెలంగాణ-చేర్యాల

కంటి సమస్యతో ఏ ఒక్కరూ బాధపడొద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ అన్నారు. మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సర్పంచ్ కత్తుల కృష్ణవేణితో కలిసి ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం వచ్చే నెల 4 వరకు కొనసాగుతుందని ప్రజలు కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గూడూరు బాలరాజు, ఉపసర్పంచ్ గూడెల్లి మాధవి, టిఆర్ఎస్వి మండల ప్రెసిడెంట్ రాజశేఖర్, ఏఎన్ఎం రాణి,పంచాయతీ కార్యదర్శి రజిత,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచడానికే వేసవి శిబిరం



నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు మన లైబ్రరీ, శ్రామిక్ విజ్ఞాన కేంద్రం జహీరాబాద్ ఆధ్వర్యంలో వేసవి శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు శ్రామిక్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి డాక్టర్ శివబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి సెలవులలో విద్యార్థులు తమ సమయాన్ని వాట్సప్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియాల్లో గడుపుతూ వృధా చేయకుండా.. చురుకుగా, సృజనాత్మకంగా గడిపేలా ప్రోత్సహిం చేందుకు మన లైబ్రరీ ఆధ్వర్యంలో గత 14ఏండ్లుగా ఈ వేసవి పిల్లల శిబిరం నిర్వహిస్తున్నారన్నారు. ఈ సంవత్సరం మన లైబ్రరీ, శ్రామిక్ విజ్ఞాన కేంద్రం సంయుక్తంగా ఈ శిబిరం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మంగళవారం ప్రారంభమైన ఈ పిల్లల పండుగలో పలు రకాలైన ఆటలు ఆడుతూ, పాడుతూ పిల్లలు ఉత్సాహంగా గడిపారన్నారు. యూ.కె.జి నుంచి 10వ తరగతి వరకూ చదువుతున్న పలు స్కూల్స్‌కు చెందిన 70 మంది విద్యార్థులు ఇందులో పాల్గొంటున్నారన్నారు. ఐదు రోజుల పాటు (ఏప్రిల్ 25 నుండి 29వరకూ) ఈ పండుగ కొనసాగుంతుందన్నారు. మట్టితో బొమ్మలు చేయడం, తోలుబొమ్మలాట, పేపర్లతో పలురకాల వస్తువులు తయారుచేయడం, కథలు చెప్పడం, కథలు రాయడం, సాంప్రదాయక ఆటలు, పాటలు పాడటం, బెస్ట్ ఫ్రమ్ వేస్ట్, మాస్కుల తయారి, బుక్ మార్క్స్ తయారి, చిత్రలేఖనం , సులభంగా గణితం, ఉపన్యాస , లఘుచిత్ర విశ్లేషణ వంటి పలు నైపుణ్యాలను పిల్లలు ఈ శిబిరంలో నేర్చుకుంటు న్నారన్నారు. ఈ నైపుణ్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఆయా రంగాల్లో నిపుణులైన శ్రీ.సి.ఏ .ప్రసాద (విద్యావేత్త), ఫయాజ్ (కంప్యూటర్ నిపుణులు), లక్ష్మి (కిడ్స్ స్కూల్ ప్రిన్సిపల్, బోడుప్పల్), షేక్ వలి (మేథ్స్ టీచర్), వంగపల్లి పద్మ(సాంస్కృతిక కళాకారిణి), వి.ఆర్. శర్మ(ప్రముఖ బాల సాహితీవేత్త), ధనదుర్గ (కిడ్స్ స్కూల్ ప్రిన్సిపల్, కూకట్‌పల్లి) తదితరులు బోధిస్తున్నారు. శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ట్రస్టీ, మనలైబ్రరి వ్యవస్థాపక అధ్యక్షురాలు డా.ఎ. విజయలక్ష్మి, మేనేజింగ్ ట్రస్ట్ బి.రాంచందర్, కార్యదర్శి డా. కె.శివబాబు, టీచర్ నయిమొద్దిన్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు శ్రీనివాస్ తదితరులు శిబిరాన్ని పర్యవేక్షిస్తున్నారన్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

జహీరాబాద్ పట్టణంలో ప్రభుత్వ నిబంధనాలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యా అధికారి కార్యాలయంలో సూపరింటెండెంట్‌కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ.. జహీరాబాద్ మండల పరిధిలో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అధిక ఫీజులు తీసుకుంటూ నడిపిస్తూ పాఠశాలల యజమాన్యం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నదన్నారు. గుర్తింపు లేకుండా 10వ తరతి వరకు అడ్మిషన్లు తీసుకుని నడుస్తున్న పాఠశాలలు పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫిర్యాదులపై నిర్లక్ష్యంగా వ్యవహరించినా ఎంఈఓ పై చట్టపరమైన చర్యలు తీసుకుని.. విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగ కుండా చూడాలన్నారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.జిల్లా అధ్యక్షులు మహేష్ సహాయ కార్యదర్శి రాజేష్, రాహుల్ ఉన్నారు.

అకాల వర్షాల పట్ల రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ-గుమ్మడిదల

రెండ్రోజులుగా విపరీతంగా కురుస్తున్న అకాల వర్షాల పట్ల రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి డి.శ్రీనివాస్ రావు సూచించారు. ప్రస్తుతం వరి పంట కోత దశలో ఉన్నది కాబట్టి.. ముందుగా పొలాల నుంచి వర్షం నీరు బయటకు పంపించే ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ దశలో మెడవిరుపు తెగులు గమనిస్తే ట్రైసైక్లోజోలు 120గ్రాములు ఎకరాకు లేదా కాసుగామైసిన్ 400ఎం.ఎల్ ఎకరాకు పిచికారీ చేయాలని.. కూరగాయలు పంటలలో నీళ్లు నిలవకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వానలు తగ్గిన తర్వాత మాత్రమే ఎరువులు వాడాలన్నారు. ఒకవేళ కోసిన ధాన్యం తడిస్తే.. 5శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేస్తే మొలకలు రావు అన్నారు. కూరగాయలు పంటలకు తెగులు సోకే ప్రమాదం ఉన్నందున తెగులు మందులు (బావిష్టిన్ లేదా ఎం 45) పిచికారీ చేయాలన్నారు. మండలంలో సుమారు 5 వేల ఎకరాలలో వరి పంట సాగులో ఉన్నదని.. నల్లవల్లి, గుమ్మడిదల, కొత్తపల్లి గ్రామాలలో వరి, కూరగాయలు పంటలు పరిస్థితిని గమనించి.. జరిగిందని సూచనలు సలహాలు ఇచ్చామన్నారు.

హరితహారం మొక్కల మధ్య విద్యుత్ స్తంభాలు





నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని మాచేపల్లి పంచాయతీలో గల నేచర్ సిటీ వెంచర్ నిర్మాణానికి విద్యుత్ సరఫరా చేయడం కోసం హరితహారం మొక్కల మధ్యనే కరెంటు స్తంభాలను వేశారు. దీంతో భవిష్యత్తులో మొక్కలకు నష్టం వాటిల్లే ప్రమాదమున్నదని స్థానికులు మండిపడు తున్నారు. మొక్కలు పెరిగినా కొద్ది కొమ్మలు వైర్ల పైకి వెళ్తాయని.. దీంతో ప్రమాదాలూ జరుగుతా యని చెబుతున్నారు. అంతేకాకుండా కష్టపడి పెంచిన మొక్కలను సైతం నరికి వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పాలక శాఖ, విద్యుత్ శాఖల మధ్య సమన్వయ లోపంతోనే ఇలాంటి దుస్థితి ఏర్పడిం దని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆ స్తంభాలను అక్కడినుంచి తొలగించి వేరే చోటు కు మార్చాలని పర్యావరణ ప్రేమికులు విజ్ఞప్తి చేస్తున్నారు. అంతేకాకుండా ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని హెచ్చరించారు.

పాఠశాల నిర్మాణానికి విద్యుత్ సరఫరా ఇవ్వట్లేదు..

దుబ్బకుంట పంచాయతీలో మన ఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా నూతన పాఠశాల పనులు గతంలో ప్రారంభి ంచారు. అయితే పనులు మొదలైనప్పటి నుంచి నేటికీ విద్యుత్ సరఫరా ఇవ్వడం లేదని స్థానికు లు ఆరోపిస్తున్నారు. ప్రయివేటు వ్యవస్థలకు పనులు క్షణాల్లో జరుగుతున్నాయని.. ప్రభుత్వ పాఠశాలకు మాత్రం ఇలా విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యహరించడం సరికాదంటున్నారు.



తహసిల్దార్‌కు సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ-జోగిపేట

ప్రొబిషనరీ ముగిసిన తమను వెంటనే క్రమబద్ధీకరణ చేయాలనే డిమాండ్‌తో రేపటి(శుక్రవారం) నుంచి సమ్మెకి వెళ్తున్నట్టు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బుధవారం స్థానిక తహసిల్దార్ వెంకటేష్‌కు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొభిషనరీ కాలం నాలుగేండ్ల గడువు ముగిసినా.. క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం ఎలాంటి చర్యలకు పూనుకో వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే తమ ను క్రమబద్ధీకరణ చేయాలన్నారు. అధికారిక వాట్స్ అప్ గ్రూపులో నుంచి కూడా లెఫ్ట్ అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వినీ త్, నర్సింహా గౌడ్, భాగ్యలక్ష్మి , శ్రీహర్ష పుష్పలత, కృష్ణ, సాయిలు, పవన్, రాము, నాగరాజు, మనోజ్ పాల్గొన్నారు.



ఉత్సాహంగా వజ్రోత్సవ క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వజ్రోత్సవ కార్యక్రమం లో భాగంగా క్రీడ ఉత్సవాలను బుధవారం మున్సిపల్‌చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న ప్రారంభించారు. వాలీబాల్ రాష్ట్ర స్థాయి క్రీడలను నిర్వహించి హుస్నాబాద్‌కు క్రీడారంగంలో కీర్తి ప్రతిష్టలను తీసుకువచ్చిన సర్దార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటిం చారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆకుల రజిత మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో క్రీడల అభివృద్ధికి పాటుపడిన కీర్తిశేషులు సర్దార్ సేవలు నేటి యువతకు ఆదర్శప్రాయమని అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంత సీనియర్ క్రీడాకారులను సత్కరించుకోవడం సంతోషకరమని అన్నారు. అనంతరం క్యారమ్స్ డబుల్స్ వాలీబాల్ క్రీడలను ప్రారంభించారు. క్యారమ్స్ డబుల్స్ విభాగంలో రెండు కేటగిరీలలో పోటీలను నిర్వహించారు. వాలీబాల్ ఫ్రెండ్లీ మ్యాచ్ సీనియర్స్, జూనియర్స్ మధ్య ఉత్సాహంగా జరిగింది. ఈ ప్రాంతంలో క్రీడల అభివృద్ధికి పాటుపడిన సీనియర్ క్రీడాకారులైన గూడ రాజిరెడ్డి ,ఎండి ఖాసిం, సుద్దాల చంద్రయ్య ,ఎండి హసన్ ,ఎండి సంధాని లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వజ్రోత్సవాల కన్వీనర్ కొండా లక్ష్మణ్, వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బండారి మనీల, క్రీడల కన్వీనర్ బూట్ల రాజమల్లయ్య, క్రీడల ఇన్చార్జీలు సిహెచ్. వీర సోమయ్య వెన్నరాజు ,సీనియర్ క్రీడాకారులు పందిల్ల శంకర్, ఆకుల వెంకన్న, ఒంటెల కృష్ణ,కన్నయ్య , పెరుమాళ్ళ శ్రీనివాస్ గౌడ్, శేఖర్ గౌడ్, వడ్డేపల్లి వెంకటరమణ, చింత కింది శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ ఆర్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ క్రీడల నిర్వహణకై సర్దార్ కుమారులు 20 వేల రూపాయలు అందిస్తున్నారని కన్వీనర్ బూట్ల రాజమల్లయ్య తెలిపారు.



పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

నవతెలంగాణ వర్గల్



మండల వ్యాప్తంగా మంగళవారం రోజున రాత్రి కురిసిన వర్షం కారణంగా ఎలాంటి పంట నష్టం జరగలేదని మండల వ్యవసాయ అధికారిని శేషశయన అన్నారు. మండలంలోని మీనాజీపేట్, వేలూరు, అంబర్ పేట్, తదితర గ్రామాలను క్షేత్ర స్థాయిలో పరిశిలించామన్నారు. ప్రస్తుతం వరి పంట పాలు పోసుకునే దశలో ఉన్నదని, ఈ దశలో చీడ పీడలు ఎక్కువగా ఆశిస్తాయి కాబట్టి రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈదురు గాలులకు వరి పైరు నెలపై పడినట్లైతే జాడ కట్లు ద్వార కట్టుకోవాలని సూచించారు. గింజలు గట్టి పడే సమయంలో వర్షం పడినట్లైతే 5 శాతం ఉప్పు ద్రవం కలిపిన నీటిని పంట పై పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో వ్యవసాయ విస్తరణ అధికారులు ధర్మేంద్ర, భారతి, క్రాంతి కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

రూ.6 లక్షలతో సైడ్ డ్రెయిన్ నిర్మాణ పనులు

మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత
నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ పట్టణంలోని 1వ, వార్డ్ లోని కస్తూరిబాయ్ కాలనీలో రూ.6 లక్షల నిధులతో సైడ్ డ్రెయిన్ (మురికి కాలువ) నిర్మాణం పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న ప్రారంభించారు. హుస్నాబాద్ పట్టణంలో ప్రతి వార్డులో సీసీ రోడ్లు , సైడ్ డ్రెయిన్ నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. నాణ్యతతో కూడిన పనులు పూర్తి చేయాలని అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీమతి ఐలేని అనిత, కౌన్సిలర్ కొంకటి నళినీ దేవి, ఐలేని శంకర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు యండి అయూబ్, కమిషనర్ సుంకే మల్లయ్య, ఏఈ సాయి ప్రణీత్ నాగరాజు, లాజరస్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఎస్ఐని సన్మానించిన సర్పంచ్



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం రాజగోపాలపేట నూతన ఎస్సై ఎల్. రాజు గౌడ్‌ను ఘణపూర్ గ్రామ సర్పంచ్ బత్తుల రజిత తిరుపతి బుధవారం శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఎస్సై రాజు గౌడ్ మాట్లాడుతూ పెద్ద వాగు చెక్ డ్యామ్‌లో నీరు నిండుగా ఉండటంతో పిల్లలను ఒంటరిగా పంపించకూడదన్నారు. సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ ఫోన్లు పోయినా కూడా 24 గంటల్లో కంప్లైంట్ ఇవ్వాలని కోరారు. ఏ సమస్య ఉన్న పోలీస్ స్టేషన్ ఆశ్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రంగారెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు



నవ తెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని 2వ వార్డులోని మహారేణుక దేవి (ఎల్లమ్మ) సప్తదశ వార్షికోత్సవం సందర్భంగా చేసిన యాగంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులను ఆలయ నిర్వాహకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ నర్సింలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలో ప్రీస్కూల్ మేళా



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్న పేట మండలంలో రామవరం అంగన్వాడీలో ప్రీస్కూల్ మేళాను అంగన్వాడీ టీచర్లు అనిత, రాజమణి, రేవతి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూపర్వైజర్ సుజాత, హాజరై మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలపై తల్లులకు సూచన చేశారు. ప్రతి ఒక్కరు అంగన్వాడీలో ఇచ్చే గుడ్లను, పోషకాహారం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రములో ప్రీ స్కూల్ డే

నవతెలంగాణ-అక్కన్నపేట

సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం ఐసిడిఎస్ హుస్నాబాద్ ప్రాజెక్ట్ అంతకపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రములో ప్రీ స్కూల్ డే కార్యక్రమం బుధవారం నిర్వహించారు.. సూపర్వైజర్ రేణుక మాట్లాడుతూ పిల్లల పరిశీలన వారి అభివృద్ధి ఏ విధంగా ఉంది. ఇతరుల సహాయంతో చేయగలిగే పిల్లలను పరిశీలించి పిల్లలకు పరిశీలన కార్డులను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇర్రి లావణ్య రాజిరెడ్డి, ఎంపీటీసీ కంది రజిత శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కార్యదర్శి చక్క వెంకటేశ్వరరావు, అంగన్వాడీ టీచర్లు సమ్మక్క, శారద, అమరావతి, ఆశ వర్కర్లు విజయ, కృష్ణవేణి, ఆయా స్వరూప, పిల్లలు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి టీడీపీ ఆర్థిక సాయం



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన లాగేల కృష్ణ ఇల్లు ఈదురు గాలులు, వడగండ్ల వర్షానికి మంగళవారం పై కప్పు రేకులు లేచిపోవడంతో ఆ కుటుంబాన్ని బుధవారం టీడీపీ నాయకులు ఒగ్గురాజు ఆధ్వర్యంలో సందర్శించి ఆ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఇల్లు లేనివారిని గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడగండ్ల వర్షం వల్ల పంటలు నష్టపోయిన రైతులకు భరోసా కల్పించి ఎకరాకు రూ.50 వేలు నష్ట పరిహారం అందించాలని, మార్కెట్‌లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని లేని పక్షంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రైతులు, ప్రజల పక్షాన పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురారం బాల నర్సయ్య, ఎండి. ఎక్బాల్, రాజయ్య, రమేష్, బాల్ నర్సయ్య, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్



నవతెలంగాణ-తొగుట : కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కుంభం శారదా రగోతం రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని బండారు పల్లి గ్రామంలో వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 7 రోజుల పాటు గ్రామంలో కంటి వెలుగు శిబిరం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో తహశీ ల్దార్ మహమ్మద్ జహీర్,వైద్య అధికారి డాక్టర్ రాదా కిషన్,మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి,రైతుబంధు అధ్యక్షుడు బోధనం కనకయ్య, ఉప సర్పంచ్ రమేష్,హెల్త్ సూపర్ వైజర్లు స్వామి,శ్యామల,మార్కెట్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, కార్యదర్శి అశ్విని, నాయకులు పరమేశ్వర్ రెడ్డి, నీల రాజయ్య, శ్రీని వాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మర్పడగ భిక్షపతి, శ్రీనివా స్ రెడ్డి, శంకరయ్య, కరుణాకర్, నీల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు అంబేద్కర్ విగ్రహం ఎదుట రైతు నిరసన ప్రదర్శన

జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్
నవతెలంగాణ-చేర్యాల



గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వడగండ్ల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 30 వేల నష్ట పరిహారం చెల్లించాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని వాసవి గార్డెన్‌లో బుధవారం జేఏసీ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ మాట్లాడుతూ పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం (నేడు) పట్టణ కేంద్రంలోని అంగడి బజార్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టి అనంతరం తహసిల్దార్‌కు వినతి పత్రం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. చేర్యాల ప్రాంతంలో యాసంగి వరి పంట పూర్తిగా దెబ్బతిని రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. అనుబంధ పంటలు కూడా దెబ్బతిన్నాయన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం స్పందించి వారికి ఆత్మస్థైర్యం కల్పించడంతోపాటు అండగా ఉండాలన్నారు. తక్షణమే ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారం చెల్లించి బాధిత రైతంగానికి భరోసా కల్పించాలన్నారు. నేటి యాసంగి పంట డబ్బులే రేపటి ఖరీఫ్ పెట్టుబడికి ఉపయోగిస్తారని, వరి, పత్తి విత్తనాలతో పాటు వాటికి సరిపడా ఎరువులను కనీసం 50 శాతం సబ్సిడీ ద్వారా అందజేసి ఆదుకోవాలన్నారు. వచ్చే ఖరీఫ్‌లో విడుదల చేసే రైతుబంధును జూన్ మొదటి వారంలోనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. రైతు నిరసన ప్రదర్శన కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో జేఏసీ కో చైర్మన్ పుర్మ ఆగం రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆది శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసిలు దాసరి కళావతి, కొమ్ము నర్సింగరావు, బుట్టి సత్యనారాయణ, బుట్టి భిక్షపతి, తడక లింగం, కొంగరి వెంకట మావో, తాడెం వెంకట స్వామి, గూడ రాజిరెడ్డి, బండి సుదర్శన్, గొర్రె శ్రీనివాస్, బోయిని మల్లేశం, అల్లం శ్రీనివాస్, మంచాల నారాయణ పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



నవ తెలంగాణ-కొండపాక

కొండపాక మండల వ్యాప్తంగా కురిసిన వడగండ్ల వాన కారణంగా నష్టపోయిన పంటలను బుధవారం అంకిరెడ్డిపల్లి బందారం, దుద్దెడ గ్రామాల్లో భారతీయ కిసాన్ జిల్లా అధ్యక్షులు జస్వంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని ఈ యాసంగిలో పంట తుది దశ నుంచి దిగుబడి దశ వరకు వివిధ వైరస్ రూపంలో పంటలకు రోగం సోకడంతో రైతులకు అడ్డగోలుగా పెట్టుబడి పెరిగిందన్నారు. తద్వారా ప్రతి రైతు అప్పుల్లో కూరుకు పోయారని, ఇప్పుడు అకాల వర్షం కారణంగా పంట చేతికి వచ్చే దశలో కూడా రైతుకు ఒక గింజ కూడా మిగలలేదన్నారు. తక్షణమే ప్రభుత్వం ఎకరాకు ముప్పై వేల చొప్పున పరిహారంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు జిల్లా మీడియా ప్రముఖ్ గూడ మహేందర్ రెడ్డి, న్యాయ ప్రముఖ్ శ్రీనివాసరావు , శ్రీనివాస రెడ్డి, దుర్మునల యాదన్ రావు, కృష్ణ మహిళ రైతులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ -గజ్వేల్ : మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో సింగాటం గ్రామంలో వడగండ్లతో నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే అధికారులతో సర్వే నిర్వహించి నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50 వేల నష్టపరిహారం చెల్లించాలన్నారు. రైతురాజ్యం అని చెపుకుంటున్న కేసీఆర్ ఫసలు బీమా యోజన పథకం తెలంగాణలో అమలు చేస్తే రైతులకు నష్టపరిహారం వచ్చేదని, పథకాన్ని అమలు చేయకపోవడం వల్లన రైతులు నష్టపోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించి రైతులకు నష్టపరిహారం అందేవరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో గజ్వేల్ మండల జోనల్ కన్వీనర్ సురేష్, మండల ప్రధానకార్యదర్శి వంజరి రాజు .కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు పంజా బాలయ్య బిజెవైయం జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్ప స్వామి యువమోర్చ మండల ఉపాధ్యక్షుడు ప్రవీణ్ మండల అధ్యక్షుడు మహేష్ నాకులు మరియు రైతు లు తదితరులు పాల్గొన్నారులి



నవతెలంగాణ-నంగునూరు : ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వడగండ్లతో పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని వైఎస్సార్ టీపీ మండల కన్వీనర్ ఎం.డీ.ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నంగునూరు మండలంలోని గ్రామాలలో అకాల వర్షం, వడగండ్ల వర్షానికి వరి పంట, కూరగాయ పంటలు, మామిడి తోటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని రైతులు తట్టుకోలేని పరిస్థితిలో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20 వేల చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని పేర్కొన్నారు. నష్టపోయిన రైతుల పంట రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను అందించాలని డిమాండ్ చేశారు. రెవిన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టపోయిన రైతుల వివరాలను సేకరించాలని కోరారు.

ఎకరాకు రూ.30 వేలు పంట నష్ట పరిహారం అందించాలి

దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి.
నవతెలంగాణ-తొగుట



పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30 వేలు నష్టపోయిన అందించాలని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం వడగళ్ల వర్షానికి తీవ్రంగా నష్టపోయిన వర్ధరాజపల్లి, గోవర్ధనగిరి, గుడికందుల గ్రామాలలో పర్యటించి రైతులను పరామర్శించారు. ఆయా గ్రామాలకు చెందిన గడ్డం శ్రీనివాస్, తిరుపతి రెడ్డి చెందిన వరి పంటలను, నంట సుధాకర్ రెడ్డి పౌల్ట్రీ ఫాంలో చనిపోయిన కోడి పిల్లలను, పౌల్ట్రీ ఫార్మ్ ధ్వంసం కావడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పంట చేతికి వచ్చే సమయం లో వడగళ్ల వర్షంతో పంట నేల పాలవడం చాలా బాధాకరం అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం అందించాల ని డిమాండ్ చేశారు.అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం లక్ష రూపాయల రైతు ఋణ మాఫీ చేయాలన్నారు.లేని యెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద యెత్తున ఆందోళన చేస్తా మని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఆయన వెంట ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి,సేవాదళ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు యెన్నం భూపాల్ రెడ్డి,జిల్లా నాయకులు గడ్డం శ్రీనివాస్,విజయపాల్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,నాయకులు మధు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఫ్యాక్స్ చైర్మన్

నవతెలంగాణ-కోహెడ



మండల కేంద్రంతో పాటు మండలంలోని సముద్రాల, వెంకటేశ్వరపల్లి, కూరెళ్ళ, చెంచల్‌చెర్వుపల్లి, గొట్లమిట్ట, వింజపల్లి గ్రామాలలో బుధవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఫ్యాక్స్ చైర్మన్ దెవేందర్‌రావుల చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అధైర్యపడవద్దని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు విక్రయించాలని సూచించారు. రైతు కళ్ళల్లో సంతోషం వారి యోగక్షేమాల కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని వారన్నారు. ప్రకృతి వైపరిత్యాల వలన అకాల వర్షం వల్ల నష్టపోయిన వివరాలను అధికారులు సేకరిస్తున్నారన్నారు. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని వారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, సీనియర్ నాయకులు నాగరాజు మధుసూదన్‌రావు, భీంరెడ్డి రాజిరెడ్డి, పొన్నాల లక్ష్మణ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పిల్లి మాధవి రాజయ్య, తోట భాగ్యలక్ష్మి ఆంజనేయులు, గాజుల రమేష్, ఇంఛార్జీ సర్పంచ్ ఎల్లబోయిన మల్లేశం, తిరుపతిరెడ్డి, ముంజ మంజుల శ్రీనివాస్, లోనె సుజాత మల్లేశం, బొలుమల్ల చంద్రయ్య, అన్నవేణి కనుకయ్య, మెట్టు రాజేందర్‌రెడ్డి, లింగం గీతాంజలి సితారి, ఎంపీటీసీలు తూటి సుజాత బాపురెడ్డి, పూల విజయ బాలయ్య, ఐకెపీ ఏపిఎం తిరుపతి, ఫ్యాక్స్ సీఈవో ముంజ మల్లిఖార్జున్, ఫాక్స్ డైరెక్టర్ గుండా తిరుపతిరెడ్డి, కొండల్‌రెడ్డి, జేరిపోతుల మణెమ్మ, నీరటి దెవయ్య, సుగుణమ్మ, తదితరులు పాల్గోన్నారు.

పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాఖాధికారులు



నవ తెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని ఉప్పరపల్లి, గోవిందాపూర్ , కోనాయపల్లి గ్రామాలలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి రాలిపోయిన పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి గోవిందరాజులు పరిశీలించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నష్టపోయిన115 ఎకరాల పంటగా అంచనగా గుర్తించామన్నారు. పంట సాగు వివరాలు నమోదు చేసుకొని జిల్లా కేంద్రానికి సమాచారాన్ని అందిస్తామని ఆయన అన్నారు. క్షేత్ర వ్యవసాయ అధికారులు పంట నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిత్తారి గౌడ్, సురేందర్ రెడ్డి, మల్లేశం గౌడ్ ఉమ్మడి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు రామ గౌని నాగరాజు గౌడు జాతీయ ఉపాధి హామీ క్షేత్రస్థాయి అధికారి రవికుమాం పాల్గొన్నారు.

వీరాపూర్‌లో కంటి వెలుగు శిభిరం ప్రారంభం



నవతెలంగాణ-బెజ్జంకి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు శిభిరాన్ని మండల పరిధిలోని వీరాపూర్ గ్రామంలో ఎంపీపీ నిర్మల,జెడ్పీటీసీ కనగండ్ల కవిత,సర్పంచ్ గన్నమనేని అనిత,ఎంపీటీసీ ముక్కీస పద్మ కలిసి బుధవారం ప్రారంభించారు.ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిభిరంలో పరీక్షలు నిర్వహించుకోవాలని ఎంపీడీఓ రాము గ్రామస్తులకు సూచించారు.ఉప సర్పంచ్ బాస్కర్,వార్డ్ సభ్యులు,మండల బీఆర్ఎస్ నాయకులు,వైద్య బృందం, గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు హజరయ్యారు.

గాలి, వడగండ్ల వర్షానికి ఎగిరిపోయిన రెండిళ్ల పైకప్పులు

నవతెలంగాణ-తొగుట



భారీ గాలి వడగండ్ల వర్షానికి ఇంటి పైకప్పు ఎగిరిపోయి యువకునికి గాయాలయ్యాయి. మంగళవారం రాత్రి మండలంలోని ఎల్లారెడ్డి పేట గ్రామంలో గాలి,వానకు రెండు ఇండ్ల పై రేకుల పైకప్పు ఎగిరిపోయాయి.బైతి కనకవ్వ ఇంటి రేకులు ఎగిరి ఇంటిలో ఉన్న బైతి ప్రవీణ్ తలపై పడడంతో తీవ్ర గాయం అయినట్లు గ్రామస్తులు తెలిపారు. అతనిని సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని అన్నారు. బుధవారం గ్రామ సర్పంచ్ గాయాల పాలైన యువకున్ని పరామర్శించారు. ఇంటిని పరిశీలించారు. పై అధికారులకు తెలియ జేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,తదితరులు ఉన్నారు.

వడగండ్ల వానతో నేలరాలిగా వరి పంటలు

నవతెలంగాణ-రాయపోల్

గత రెండు రోజులుగా కురిసిన వడగళ్ల వానకు మండల పరిధిలోని వరి పంటలు దెబ్బతిన్నాయి. రైతులు ఆరుగాలు కష్టపడి పంట చేతికి వచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. రాయపోల్ మండల పరిధిలో యాసంగికాలంలో 10,600 ఎకరాల్లో వరి సాగు చేయగా, సుమారు 833 ఎకరాల వరి పంట, 50 ఎకరాల మొక్కజొన్న పంటలు వర్షాలకు నేల రాలిపోయి నష్టం వాటిల్లింది. సరైన సమయంలో విత్తనాలు నాటి వాటికి సరిపడా ఎరువులను వేసి కంటికి రెప్పలాగా పంటలను కాపాడుకుంటూ వస్తున్న రైతన్నలకు అకాల వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లింది. రైతులు ఇప్పుడు చేసేది ఏమీ లేక రాలిపోయిన పంటను చూసి బోరున విలపిస్తున్నారు. ప్రభుత్వం జరిగిన నష్టపరిగారని అంచనా వేసి ఆదుకోవాలని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు.



ఘనంగా బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవం

నవతెలంగాణ-కొండపాక



దుద్దెడ గ్రామ నాభి శిల (బొడ్రాయి) ప్రథమ వార్షికోత్సవం బుధవారము అంగరంగ వైభవంగా జరిగింది. మహంకాళి, మహా సరస్వతి, దుర్గాదేవి, గణపతి, మాతంగి తదితర పరివార దేవతామూర్తులకు సైతం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితులు కలుషస్తాపన, గణపతి పూజ ఆవాహన దేవతా ప్రతిష్ట, వాస్తు నవగ్రహ రుద్ర హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహంకాళి, దుర్గాదేవి, మాతంగి, బొడ్రాయి ఆలయాల వద్ద ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అలంకారం చేశారు. అనంతరం వేద పండితులు గొల్లపల్లి రఘురామ శర్మ, కోటా శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో హోమం పూర్ణాహుతి నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు. సాయంత్రం పంబాల వారిచే బొడ్రాయి వద్ద సంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అంతకుముందు ముత్యాల పోచమ్మ, నల్ల పోచమ్మ, సహా గ్రామదేవతలకు సదరు బోనాలు సమర్పించారు. చివరగా పంబల పూజారులు బొడ్రాయి చుట్టూ పతము, వేసి రతి సమకూర్చారు, అనంతరం గావు పట్టి పులగం పోశారు, ఈ కార్యక్రమం స్థానిక సర్పంచ్ ఆరెపల్లి మహాదేవ్గౌడ్ దంపతులు హోమము నిర్వహణలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మంచాల శ్రీనివాస్, ఎంపీటీసీ గురజాడ బాలాజీ, మంచాల కృష్ణమూర్తి, పిల్లి నాగరాజు ,పోతుగంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


మిషన్ 50ని సక్సెస్ చేద్దాం

ఎమ్మార్పీఎస్ నాయకులు
నవతెలంగాణ-గజ్వేల్



మిషన్ 50ని సక్సెస్ చేద్దామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మైసరాములు, జిల్లా కో కన్వీనర్ ముంద్రాతి కృష్ణ అన్నారు. బుధవారం గజ్వేల్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ప్రజ్ఞాపూర్‌లోని హరిత హోటల్‌లో ఎమ్మార్పీఎస్ గజ్వేల్ మండల ఇంచార్జి ఉబ్బని ఆంజనేయులు మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో తిరుపతిలో జరిగిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జాతీయ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మిషన్ 50ని సక్సెస్ చేయాలని తీర్మానం చేశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మాదిగ, మాదిగ ఉప కులాలు ఏకం కావాలన్నారు. మాదిగలను మోసం చేస్తున్న కేసీఆర్, బీజేపీలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ త్వరలో హైదరాబాద్‌లో భారీ బహిరంగసభ నిర్వహించనున్నామని తెలిపారు. అందుకోసం వచ్చే నెల 9న ఉమ్మడి మెదక్ జిల్లా సదస్సు నిర్వహిస్తామన్నారు. ఈ సదస్సుకు మంద కృష్ణ మాదిగ రానున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి, మాదిగ, ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర నాయకులు ఉప్పరి పల్లి నాగభూషణం, మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎర్రోళ్ల గంగాధర్, చెబార్తి మహేష్, పైసా బాబు, పొట్ట కర్ణాకర్, పల్లిపటి రాజు, ములుగు స్వామి, నవీన్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణీ



నవ తెలంగాణ- గజ్వేల్ : ఆరోగ్య వరప్రదాయని అంబలి చాలా మంచిదని నాచారం దేవస్థానం డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ అన్నారు. గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద వాసవి మిత్ర బృందం ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద బుధవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్యప్రదాయని అంబలి ఆరోగ్యానికి మంచిదని ఎన్నో పోషకాలు ఉన్న అంబలి సేవించడం ఆరోగ్యానికి చాలా మంచిదని, ఉచిత అంబలి పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సేవే పరమావధిగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. అంగడి రోజున అంబలి, ఆదివారం మజ్జిగ పంపిణీ చేస్తున్న, ఆర్యవైశ్య సంఘం నాయకులకు ఆ దేవదేవుల్ల ఆశీస్సులు ఉంటాయని చక్కని కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నాయకులు మరుమాముల ఓంకారం, తోట బిక్షపతి, శివకుమార్, శ్రీధర్, నాగరాజు, వెంకటేష్ రోహిత్, రామకోటి రామరాజు, తదితరులు పాల్గొన్నారు.